జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php

సంపుటి 7 సంచిక 107 | హైదరాబాద్, జులై 01 శనివారం 2023 | 8 పేజీలు | వెల : 5.00

ప్రజాపాలన

నిజాయితీ, నిబద్ధతతో జర్నలిస్టుగా పనిచేయాలనుకొంటున్నారా?

మీ ఏరియాలోని ప్రజల సమస్యలను మీ కలం ద్వారా ప్రభుత్వదృష్టికి తీసుకువెళ్లాలి అనుకుంటున్నారా ?ఇంకెందుకు ఆలస్యం మీ ఏరియాకు మీరే రిపోర్టర్... రండి ..ప్రజాపాలన దినపత్రిక మీకు అవకాశం కల్పిస్తుంది

వివరాలకు సంప్రదించండి 8886022523



ఆసిఫాబాద్‌లో పోడు పట్టా అందజేస్తున్న సీఎం

# పోడు పోరు కేసులు ఎత్తేస్తం

## ఆసిఫాబాద్ సభలో ముఖ్యమంత్రి కేసీఆర్

పోడు భూములకు పట్టాలు పంపిణీ చేసిన సీఎం

రైతుబంధు చెక్కునూ అందించిన ముఖ్యమంత్రి

కలెక్టరేట్ భవనాన్ని ప్రారంభించిన చంద్రశేఖర్ రావు

**మారుమూల ప్రాంతాలకు 3 ఫేస్ కరెంటిస్తామన్న సీఎం**

(తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భావించి తీసుకొచ్చిన పోడు భూముల పట్టాల పంపిణీ కార్యక్రమాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రారంభించారు. పోడు పట్టాలన్నింటినీ మహిళల పేరుమీదే అందించినట్లు సీఎం తెలిపారు. అదేవిధంగా గిరిజనులపై పెట్టిన పోడు భూముల కేసులన్నీ రద్దు చేస్తాం అని హామీ ఇచ్చారు.)

మంచిర్యాల బ్యూరో, ( ఆసిఫాబాద్ ) జూన్ 30, ప్రజాపాలన:గిరిజనులపై పెట్టిన పోడు భూముల కేసులన్నీ రద్దు చేస్తామని ప్రకటించిన ముఖ్యమంత్రి కేసీఆర్, ఆసిఫాబాద్, సర్పూర్(టి) నియోజకవర్గాల ఆదివాసీలకు పోడు పట్టాలు, రైతు బంధు చెక్కులు అందజేశారు. శుక్రవారంభారత్ రాష్ట్ర సమితి (భారాస) పార్టీ కార్యాలయం, ఎస్పీ కార్యాలయం, సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయాన్ని కుమురం భీం విగ్రహాన్ని సీఎం ఆవిష్కరించారు. (మిగతా 2లో..)

## తెలంగాణ ప్రజలకు

# మోదీ క్షమాపణ చెప్పాలి: కేటీఆర్



మహబూబాబాద్ : తెలంగాణ గిరిజన బిడ్డలకు ఇచ్చిన హామీలను విస్మరించిన ప్రధాని నరేంద్ర మోదీ వెంటనే క్షమాపణలు చెప్పాలని రాష్ట్ర మున్సిపల్ , ఐటీ శాఖల మంత్రి కే తారకరామారావు డిమాండ్ చేశారు. శుక్రవారం మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో గిరిజనులకు పోడుభూముల పట్టాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో కేటీఆర్ మాట్లాడారు.ఏపీ పునర్విభజన చట్టంలో పొందుపరిచిన విధంగా ట్రైబల్ యూనివర్శిటీని ఏర్పాటు చేస్తామని పార్లమెంట్‌లో ప్రధాని నరేంద్ర మోదీ, ప్రభుత్వం హామీ ఇచ్చింది. కేంద్రం అడిగితే గిరిజన యూనివర్శిటీ కోసం 360 ఎకరాల భూమిని ములుగు జిల్లా కేంద్రంలో రాష్ట్ర ప్రభుత్వం కేటాయించింది. అయినా ఇప్పటి వరకు వర్శిటీని ఎందుకు నెలకొల్పడం లేదని కేంద్రాన్ని కేటీఆర్ నిలదీశారు. బయ్యారంలో ఉక్కు కర్మాగారం స్టీల్ అథారిటీ ద్వారా పెడుతామని హామీ ఇచ్చి తొమ్మిది సంవత్సరాలు అయింది. కాజిపేటలో కోచ్ ఫ్యాక్టరీ అన్నారు. కాని నేడు మోసం చేస్తున్నారు. రైళ్లను తయారు చేసే కోచ్ బదులు మరమ్మతులు చేసే దుకాణం పెడుతున్నారు. ఇది ఎంతో అన్యాయమని ఆరోపించారు.ఇచ్చిన మాట తప్పినందుకు తెలంగాణ ప్రజలకు మోదీ క్షమాపణ చెప్పాలని, ఇచ్చిన హామీలపై వరంగల్ పర్యటనలో ప్రధాని మోదీ సమాదానం చెప్పాలని డిమాండ్ చేశారు. గుజరాత్‌లో 21వేల కోట్లరూపాయలతో కోచ్ ఫ్యాక్టరీ పెట్టారని ఆరోపించారు. గుజరాత్‌కు ఒక న్యాయం. తెలంగాణకు ఒక న్యాయమా . ఇది మంచి పద్దతి కాదని కేటీఆర్ అన్నారు. దేశానికి ప్రధాని మంత్రి తప్పా గుజరాత్‌కు కాదని అన్నారు. కాంగ్రెస్ నాయకులు అధికారంలోకి రావడానికి ఆడే అబద్ధాలను అసలే నమ్మవద్దని కోరారు. 50 సంవత్సరాలు మోసం చేశారు. మళ్లీ మోసం చేయడానికి వస్తున్నరు. ఆగం కావద్దని సూచించారు. అన్ని రకాలుగా పేదలను కడుపులో పెట్టుకుని చూసుకుంటున్న ముఖ్యమంత్రి కేసీఆర్‌ను భారీ మెజారిటీ మరోసారి అధికారంలోకి తీసుకురావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మంత్రులు ఎర్రబెల్లి దయాకర్ రావు, సత్యవతి రాథోడ్ తదితరులు పాల్గొన్నారు.



## ముంబైలో ఎడతెగని వర్షాలు..

ముంబై: మహారాష్ట్ర రాజధాని ముంబైలో గత వారం రోజులుగా ఎడతెగని వర్షాలు కురుస్తున్నాయి. గత ఆదివారం నుంచి విరామం లేకుండా ముంబై నగరాన్ని వర్షాలు ముంచెత్తుతూనే ఉన్నాయి. దాంతో లోతట్టు ప్రాంతాలన్నీ నీట మునిగాయి. నగరంలోని అంధేరీ సహా పలు ఏరియాల్లోని అండర్‌పాస్‌లు, సబ్‌వేలలో వరద నీరు నిలవడంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతున్నది. (మిగతా 2లో..)

## ఢిల్లీ ఆర్డినెన్స్‌పై సుప్రీంను ఆశ్రయించిన ఆప్ సర్కార్



న్యూఢిల్లీ : దేశ రాజధానిలో బ్యూరోక్రాట్ల బదిలీలు, పోస్టింగ్‌లపై పట్టుబిగిస్తూ కేంద్ర ప్రభుత్వం జారీచేసిన ఢిల్లీ ఆర్డినెన్స్‌ను ఆప్ సర్కార్ శుక్రవారం సుప్రీంకోర్టులో సవాల్ చేసింది. ఈ ఆర్డినెన్స్ రాజ్యాంగవిరుద్ధమని, ఇది ఏకపక్షంగా ఉందని పేర్కొంటూ ఆర్డినెన్స్‌ను తక్షణమే నిలిపివేయాలని అరవింద్ కేజ్రీవాల్ నేతృత్వంలోని ఢిల్లీ ప్రభుత్వం కోరింది. తన పౌర అధికారులపై ఎన్నికైన ప్రభుత్వం నియంత్రణను ఈ ఆర్డినెన్స్ పక్కదారి పట్టించేలా ఉందని పేర్కొంది. కేంద్రం ఆర్డినెన్స్ ముఖ్యమంత్రిని ఈ ప్రక్రియలో భాగస్వామ్యం చేస్తూనే మరోవైపు ఎన్నికైన ప్రభుత్వాన్ని ధిక్కరించేలా ఉందని ఢిల్లీ ప్రభుత్వం సర్వోన్నత న్యాయస్థానంలో దాఖలు చేసిన పిటిషన్‌లో పేర్కొంది.నిబంధనల ప్రకారం లెఫ్టినెంట్ గవర్నర్ మంత్రి మండలి సహాయ సహకారాలకు అనుగుణంగా పనిచేయాల్సి ఉంటుందని ప్రభుత్వం వాదించింది. కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన ఆర్డినెన్స్ రాజ్యాంగ ధర్మాసనం తీర్పుకు విరుద్ధంగా ఉందని స్పష్టం చేసింది. కాగా, ఢిల్లీ బ్యూరోక్రాట్ల బదిలీలు, పోస్టింగ్‌లపై పట్టు కోసం కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన ఢిల్లీ ఆర్డినెన్స్‌కు వ్యతిరేకంగా ఆప్ తన పోరాటాన్ని ఉధృతం చేయనుంది. జులై 3 నుంచి ఆర్డినెన్స్ ప్రతులను దగం చేసేలా దశల వారీ ప్రచార కార్యక్రమానికి ఆప్ పిలుపు ఇచ్చింది.దేశ రాజధానిలో బ్యూరోక్రాట్ల సర్వీసులపై పట్టు బిగించే ఆర్డినెన్స్ ప్రతులను ఢిల్లీ సీఎం, ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్ దగ్ధం చేస్తారు. ఎన్నికైన ఢిల్లీ ప్రభుత్వ అధికారాలను కోత విధిస్తూ మే 19న కేంద్ర ప్రభుత్వం ఆర్డినెన్స్ తీసుకువచ్చింది. ఈ ఆర్డినెన్స్‌కు వ్యతిరేకంగా తమ పోరాటానికి సహకరించాలని ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ విపక్ష నేతలను కలిసి విజ్ఞప్తి చేస్తున్నారు.

# మెట్రో రైల్లో ప్రధాని మోడీ...





న్యూఢిల్లీ : ప్రధాని నరేంద్రమోడీ శుక్రవారం మెట్రో రైల్లో ప్రయాణించారు. ఈ సందర్భంగా మైట్రో ప్రయాణీకులతో సరదాగా ఆయన ముచ్చటించారు. శుక్రవారం 'ఢిల్లీ విశ్వవిద్యాలయ శతాబ్ది ఉత్సవాల్లో' పాల్గొనేందుకు ఆయన ఉదయం ఢిల్లీలోని లోక్ కళ్యాణ్ మార్గ్ మెట్రో స్టేషన్ నుండి విశ్వవిద్యాలయ మెట్రో స్టేషన్ వరకు రైల్లో ప్రయాణించారు. ఈ సందర్భంగా ఆయన మెట్రో రైల్లోని ప్రయాణీకులతో మాట్లాడు తున్న మోడీ ఫొటోలు ప్రస్తుతం సోషల్‌మీడియాలో వైరల్ అవుతున్నాయి. కాగా, ఢిల్లీ విశ్వవిద్యాలయం మే 1వ తేదీ 1922వ సంత్సరంలో స్థాపించబడింది. గడచిన వందేళ్లలో ఎంతోమంది విద్యార్థులకు అపారమైన విజ్ఞానాన్ని అందించింది. ప్రస్తుతం 86 విభాగాలు, 90 కళాశాలలు, 6 లక్షలకు పైగా విద్యార్థులు ఈ విశ్వవిద్యాలయంలో విద్యనభ్యసిస్తున్నారు.



## రామచంద్రపూర్ నూతన గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి భూమి పూజ



సైదాపూర్ /ప్రజా పాలన: జూన్ 30 : సైదాపూర్ మండల పరిధిలోని రామచంద్రపూర్ గ్రామంలో నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి శుక్రవారం రోజున భూమి పూజ చేసిన గ్రామ సర్పంచ్ రేగుల సుమలత- అశోక్, వార్డ్ నెంబర్లు బొల్లం నాగేంద్రబాబు, సుంకరి నిర్మల, జనగం తిరుపతి, సమ్ము లక్ష్మి, గుంటి బుజ్జమ్మ, కో ఆప్షన్ నెంబర్ బండారి సంపత్ లు గ్రామ పెద్దలు ప్రజలు భూమి పూజ లో పాల్గొన్నారు. హుస్నాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే. ఒడితల సతీష్ బాబు ప్రత్యేక చొరవతో ఎన్.ఆర్ ఈజిఎస్ నిధులు 20 లక్షల రూపాయలతో నూతన గ్రామపంచాయతీ రామచంద్రపూర్ లొ భవన నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు. మండలంలోని ప్రతి గ్రామంలో నూతన గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి కెసిఆర్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రేగుల సుమలత- అశోక్ మాట్లాడుతూ మా గ్రామంలోని ప్రజలు పార్టీలకు అతీతంగా సంక్షేమ అభివృద్ధి పథకాలను సద్వినియోగం చేసుకుంటూ అభివృద్ధిలో పాల్పంచుకుంటూ ముందుకెళ్తున్నాం. గత ప్రభుత్వాలు చేయలేని అభివృద్ధి టిఆర్ఎస్ ప్రభుత్వంలో చిన్న గ్రామ పంచాయతీలలో అభివృద్ధిలో పరుగులు తీస్తున్నాయి. రామచంద్రపూర్ లొ సహాయ సహకారాలు అందించిన గ్రామ ప్రజలందరికీ కృతజ్ఞతలు తెలుపుతున్నాం.

# పోడు పోరు కేసులు ఎత్తేస్తాం..

(మొదటి పేజీ తరువాయి)





అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆసిఫాబాద్ కేంద్రంగా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 1,51,000 మంది రైతులకు 4.06 లక్షల ఎకరాలకుపైగా పోడు భూముల పట్టాల పంపిణీ ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రగతి నివేదిన సభలో సీఎం కేసీఆర్ ప్రసంగించారు. "గతంలో వర్షాకాలం వచ్చిందంటే గిరిజనులు వ్యాధులతో సతమతం అయ్యేవారు. 'మంచం పట్టిన మన్యం' అని పతాక శీర్షికలతో పత్రికల్లో వచ్చేవని , ఇప్పుడా దుస్థితి లేదన్నారు. మిషన్ భగీరథ నీళ్లతో వ్యాధులు రావడం బాగా తగ్గిపోయింది. మారుమూల ఆసిఫాబాద్‌కు కూడా వైద్యకళాశాల తెచ్చుకున్నాం అని, వార్ధానదిపై వంతెన కావాలని స్థానిక ఎమ్మెల్యే కోనేరు కోనప్ప అడిగారు.. ఇప్పుడే మంజూరు చేస్తున్నా అని అన్నారు.హొఆసిఫాబాద్‌కు ఐటీఐ కావాలని ఆగిగారు.. అది కూడా మంజూరు చేస్తున్నానని, నాగమ్మ చెరువును పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తాం మని సియం హామీ ఇచ్చారు.ఈ పోడు విషయంలో గిరిజన రైతులు మాత్రమే కాకుండా గిరిజనులు కానివారు కూడా ఉన్నారని, అయితే, 75 ఏళ్లుగా వారు ఒక హొచోట నివాసముంటున్నట్లు రుజువు చేయాల్సి ఉంటుందని ,అందుకోసం ఒక ప్రక్రియను తీసుకొస్తాం అన్న సియం త్వరలోనే పనులు పూర్తి చేసి వారికి కూడా న్యాయం చేస్తాం అని తెలిపారు. గతంలో అడవులను ఆక్రమించారని కొంతమంది గిరిజనుల మీద కేసులు నమోదయ్యాయి. ప్రభుత్వమే ఈరోజు వారికి పట్టాలిచ్చి.. రైతు బంధును మంజూరు చేసిందని తెలిపారు. వారిమీద నమోదు చేసిన కేసులను వెంటనే ఎత్తివేయాలని నిర్ణయించామని, అందుకోసం అనుసరించాల్సిన ప్రక్రియపై సీఎస్, డీజీపీకి ఆదేశాలు జారీ చేస్తామని తెలిపారు.

**ధరణి తీసేస్తే మళ్లీ పైరవీకారుల, లంచగొండుల రాజ్యం వస్తుంది**

అధికారంలోకి వస్తే ధరణి తీసేస్తామని కాంగ్రెస్ చెబుతోంది. ధరణి తీసేస్తే మళ్లీ పైరవీకారుల, లంచగొండుల రాజ్యం వస్తుందని సియం అన్నారు. ధరణి ఉండాలా.. వద్దా? మీరే చెప్పండి అని సభను ఉద్దేశించి అన్నారు. రైతుల కోసమే ధరణి తెచ్చామన్న సియం , నయా పైసా బిల్లు కట్టకుండా ఉచిత కరెంటు ఇచ్చే సదుపాయం దేశంలో ఒక్క తెలంగాణలో మాత్రమే ఉందని అన్నారు. అదేవిదంగా పోడు భూములకు 3ఫేజ్ కరెంటు ఇస్తాం అన్న సియం , తెలంగాణలో అమలు చేస్తున్న పథకాలు ఇక్కడ కూడా అమలు చేయాలని మహారాష్ట్ర రైతులు డిమాండ్ చేస్తున్నారని తెలిపారు. లేదంటే తెలంగాణలో కలిపేయాలని మహారాష్ట్రలోని వివిధ గ్రామాల సర్పంచులు డిమాండ్ చేస్తున్నారని పేర్కొన్నారు. మహారాష్ట్రలో భారాసకు బ్రహ్మరథం పడుతున్నారని పేర్కొన్నారు. ఆసిఫాబాద్, కాగజ్‌నగర్ మున్సిపాలిటీలకు రూ.25కోట్లు చొప్పున, హొజిల్లాలోని 335 గ్రామ పంచాయతీలకు రూ.10లక్షల చొప్పున సీఎం ప్రత్యేక నిధి నుంచి మంజూరు చేస్తున్నా" అని సీఎం కేసీఆర్ ప్రకటించారు. అదేవిధంగా మంచిర్యాల జిల్లా లోని మున్సిపాలిటీ లకు 25కోట్లు , గ్రామపంచాయతీ లకు 10లక్షలు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు మహమూద్ అలీ , ఇంద్రకరణ్ రెడ్డి, ప్రశాంత్ రెడ్డి, ఎమ్మెల్సీ దండె విఠల్ , మాజీ మంత్రి , ఎమ్మెల్యే జోగు రామన్న, భారాస ఎమ్మెల్యేలు కోనేరు కోనప్ప, ఆత్రం సక్కు, బాల్క సుమన్, రేఖా శ్యాంనాయక్ , జడ్పీ చైర్పసన్ కోవలక్ష్మీ , నల్లాల భాగ్యలక్ష్మి, పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# పిట్లబర్జ్ ప్రభుత్వాసుపత్రికి వాటర్ కూలర్ డొనేట్ చేసిన ఇన్నర్ వీల్ క్లబ్



హైదరాబాద్ (ప్రజాపాలన ప్రతినిధి): సామాజిక సేవలో ఎప్పుడు ముందుండే ఇన్నర్ వీల్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ సృజన ఆధ్వర్యంలో పిట్లబర్జ్ ప్రభుత్వ మెటర్నిటీ హాస్పిటల్లో 80 లీటర్ల వోల్టాస్ వాటర్ కూలర్ డొనేట్ చేయడం జరిగింది. దీనిని ప్రెసిడెంట్ సిద్దికా బేగం ఫ్యామిలీ ,ఎస్ దీపక్ సింగ్ ఫ్యామిలీ ,PP రమాదేవి స్పాన్సర్ చేశారు . ఈ వాటర్ కూలర్ ఏర్పాటు చేయడంలో హెల్త్ డిపార్ట్మెంట్ షాహిఫా బేగం, హాస్పిటల్ సూపర్ఇంటెండెంట్ డాక్టర్ మాలతి, ఆర్ ఎం ఒ డాక్టర్ ఎస్ పి ,జైన్,డాక్టర్. కవిత లు ఎంతగానో సహకరించారు. ఈ కార్యక్రమంలో పాస్ట్ అసోసియేషన్ ట్రెజరర్ పద్మాశర్మ ,పాస్ట్ ప్రెసిడెంట్ రమాదేవితో పాటు సెక్రెటరీ జ్యోతి, ఇతర క్లబ్ సభ్యులు పాల్గొన్నారు. ఈ వాటర్ కూలర్ ఏర్పాటుకు సహకరించిన సభ్యులందరికీ స్పాన్సర్స్ కి , విచ్చేసిన సభ్యులకు సిద్ధిక బేగం ధన్యవాదాలు తెలియజేశారు.

## ఎవరికి ఏ అవసరం వచ్చినా మన మధిరలో మొట్టమొదట గుర్తుకు వచ్చే వ్యక్తిఆర్కే ఫౌండేషన్ రెస్క్యూ టీం




దోర్నాల రామకృష్ణ జ్యోతి. పెళ్లి రోజు శుభాకాంక్షలు తెలిపిన పలువురు ప్రముఖులు మధిరజూన్ 30 ప్రజాపాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో ఎవరికి ఏ అవసరం వచ్చినా మన మధిర లో ఆర్కే ఫౌండేషన్ వారు గత ఐదు సంవత్సరాలుగా మధిరలోఎక్కడ యాక్సిడెంట్ జరిగిన వెంటనే వారికి తగిన వైద్య చికిత్సలు.ఏ వ్యక్తికి రక్తం అవసరం వచ్చిన వెంటనే వారికి రక్తం అందించటం.గుర్తుతెలియని వ్యక్తి చనిపోతే వెంటనే వారికి తగిన సహాయం అందించటం.ఎవరైనా అనాధలు వృద్ధులు కనబడితే వెంటనే గుర్తుకు వచ్చేది వాళ్లే.మధిరలో వీరంటే తెలియని వాళ్ళు బహుశా ఎవరు ఉండకపోవచ్చు.. మూడు సంవత్సరాల క్రితం ఆర్కే ఫౌండేషన్ అనాధ ఆశ్రమం స్థాపించి దాదాపు 300 మంది గుర్తు తెలియని అనాధలను అభాగ్యులను చేరదీసి మతిస్థిమితం కోల్పోయిన ఎంతోమందికి ఆసరాగా నిలబడుతు.ప్రతి సంవత్సరం ఎంతోమంది సమాజ సేవకులను గౌరవిస్తూ వారిని సత్కరిస్తు.. సేవకు అర్థం తెలిపి.దాదాపు 50 జాతీయ అంతర్జాతీయ అవార్డులతో మన మధిర కీర్తిని ఎగురవేసిన మన మధిర ముద్దుబిడ్డ..మన అందరివాడు.డాక్టర్ .దోర్నాల రామకృష్ణ జ్యోతి వివాహ దినోత్సవ శుభాకాంక్షలు. పలువురు ప్రముఖులు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో వర్ధిల్లాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ..యర్రగుంట లక్ష్మి రమేష్.21 వ వార్డు కౌన్సిలర్ ఆర్కే ఫౌండేషన్ రెస్క్యూ టీం చైర్మన్ డాక్టర్ దోర్నాల రామకృష్ణ జ్యోతి వివాహ దినోత్సవ సందర్భంగా వారిని ఘనంగా సన్మానించిన యర్రగుంట లక్ష్మీ రమేష్ కందుల రాంబాబు తదితరులు. ఈ సందర్భంగా ఆర్కే ఫౌండేషన్ రెస్క్యూ టీం సేవలను పలువురు ప్రముఖులు కొనియాడారు.

## పేదల తరపున పోరాటానికి దక్కిన ఫలితమిది : హైకోర్ట్ అడ్వకేట్ షేక్ జిలానీ



హైదరాబాద్ (ప్రజాపాలన ప్రతినిధి): పేద ప్రజలకు చెందాల్సిన భూమి కోసం గత కొన్నేళ్లుగా తాను చేస్తున్న పోరాటానికి ఫలితం దక్కిందని హైకోర్ట్ అడ్వకేట్ షేక్ జిలానీ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1947లో హనీఫా బీకి రంగారెడ్డి జిల్లా సరూర్ నగర్ మండలం సర్వే నంబర్ 7 తో పాటు పలు సర్వే నంబర్లు దాదాపు 10 వేల ఎకరాల భూమిఉండేదని,ఇది పూర్తిగా ప్రైవేట్ భూమని, హనిఫాబీ మరణించడంతో ఆమె వారసులకు ఈ స్థలం భాధ్యత మొత్తం అప్పగించబడిందన్నారు.వారుతమ అమ్మ హనిఫాబీ ఇచ్చిన వాగ్దానం ప్రకారం అన్ని మతాల,వర్గాలకి చెందిన 50వేల మందికి 100 గజాల చొప్పున స్థలాన్ని అందించారని తెలిపారు.ఈ స్థలం విషయం లో ప్రభుత్వం తరపున హైకోర్టు లో కేసు ఇన్నేళ్లుగా కొనసాగగా పేద ప్రజలు న్యాయం కోసం తమ తరపున పోరాడటానికి హైకోర్స్ అడ్వకేట్ షేక్ జిలానీని సంప్రదించగా ఆయన ఈ పేద ప్రజల తరపున స్వచ్ఛందంగా పోరాడటానికి ముందుకు వచ్చారు. చివరకు హైకోర్టు అన్ని విషయాలుపరిశీలించి, వాదనలు విన్న తరువాత ఈ భూములు ప్రైవేట్ భూములు కావడంతో ఫారెస్ట్ డిపార్ట్ మెంట్ కు ఎటువంటి సంబంధం లేదని వీటి హక్కులన్నీ హనీఫా బీ కుటుంబ సభ్యులు కేటాయించిన పేదలకు చెందుతుందని తుది తీర్పును ప్రకటించింది. పేదలకు అనుకూలంగా తీర్పురావడంతో హైకోర్టు న్యాయవాది షేక్ జిలానీ కోర్టు ఇచ్చిన తీర్పు వివరాలను తీసుకుని. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని కలిసి విజ్ఞాపన పత్రం అందజేశారు. పేద ప్రజల భూమిని వారి పేర్లపై రిజిస్ట్రేషన్ చేయాలని ముఖ్యమంత్రికి హైకోర్టు అడ్వకేట్ షేక్ జిలానీ విజ్ఞప్తి చేశారు.సందర్భంగా తమ తర పున పోరాడినహైకోర్టుఅడ్వకేటకుధన్యవాదాలుతెలిపి ఘనంగా సన్మానించారు.

## ముంబైలో ఎడతెగని వర్షాలు..

(మొదటి పేజీ తరువాయి)

ఉదయం కూడా అంధేరీలో భారీ వర్షం పడటంతో సబ్‌వేలో భారీగా వరదనీరు నిలిచింది. దాంతో వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. ఆ తర్వాత వర్షం తగ్గుముఖం పట్టడంతో నీటిని తొలగించి రాకపోకలను పునరుద్ధరించారు. ఈసారి రుతుపవనాల రాక ఆలస్యమైనప్పటికీ ముంబైలో జూన్ నెలలో కురువాల్సిన వర్షాల్లో 97 శాతం కురిశాయని అధికారులు తెలిపారు.మరోవైపు ముంబైలోని ఆరేబియా సముద్ర తీరం అల్లకల్లోలంగా మారింది. సముద్ర తీరాన్ని ఆనుకుని ఉన్న మెరైన్ డ్రైవ్ (నేతాజీ సుభాష్ చంద్రబోస్ రోడ్డు) వైపు అలలు ఉవ్వెత్తున ఎగిసిపడుతున్నాయి.

# పేదలకు ఇండ్లు, ఇండ్ల స్థలాలు ఇవ్వాలని నేడు కలెక్టరేట్ ముందు ధర్నా



శంకరపట్నం జూన్ 30 ప్రజాపాలన రిపోర్టర్:పేదలకు ఇండ్లు, ఇండ్ల స్థలాలు ఇవ్వాలని శంకరపట్నం మండల కేంద్రంలో శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వడ్ల రాజు డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా ప్రజాసంఘాల పోరాట వేదిక బాధ్యులు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వడ్ల రాజు మాట్లాడుతూ... తెలంగాణలో టిఆర్ఎస్ పార్టీ తాము అధికారంలోకి వస్తే అర్హులైన పేదలందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, ఇంటి స్థలాలు ఇస్తామని, సొంత ఇంటి స్థలం ఉన్న వారికి ఐదు లక్షలు ఇస్తామని పేదలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చి 9 సంవత్సరాలు గడుస్తున్న అర్హులైన పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, ఇంటి స్థలం ఇవ్వకపోవడం శోచనీయం అన్నారు. ఇండ్లు లేని పేదలకు కేంద్ర ప్రభుత్వం ఆవాస్ యోజన పథకం కింద 15 లక్షల రూపాయలు ఇవ్వాలని, రాష్ట్ర ప్రభుత్వం పది లక్షల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రజా సంఘాల పోరాట వేదిక ఆధ్వర్యం లో రాష్ట్రంలోని 64 చోట్ల ప్రభుత్వ స్థలాలు గుర్తించి గుడిసెలు వేయించామని, జిల్లాలో కూడా అర్హులైన పేదలందరినీ సమీకరించి ప్రభుత్వ స్థలాలు ఆక్రమించి పేదలకు పంచుతామని అన్నారు. కరీంనగర్ జిల్లా కేంద్రం చుట్టుపక్కల ఉన్న రేకుర్తి, కమాన్ పూర్, చింతకుంట, బొమ్మకల్, తిమ్మాపూర్ గ్రామాలలో ప్రభుత్వ భూములు రియల్ ఎస్టేట్ వ్యాపారులు ఆక్రమించి కబ్జాలకు పాల్పడుతున్న, ప్రభుత్వ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు ఉంటున్నారని, పేదలు ఇండ్ల స్థలాలు కావాలని పోరాటం చేస్తే అక్రమ కేసులు బనాయిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.పద్మానగర్ లోని డబల్ బెడ్ రూమ్ ఇండ్లు సంవత్సరాల కొద్ది అసంపూర్తిగా మిగిలి ఉన్నాయని, తీగలగుట్టపల్లి, ఆరేపల్లి లోని డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాలుగా మారాయని అన్నారు. ప్రభుత్వం వెంటనే అసంపూర్తిగా ఉన్న ఇండ్లను పూర్తి చేసి అర్హులైన పేదలందరికీ పంచాలని డిమాండ్ చేశారు.ప్రజా సంఘాల పోరాట వేదిక ఆధ్వర్యంలో జిల్లాలోని పలు గ్రామాలలో దరఖాస్తులు పెట్టిస్తున్నామని, అర్హులైన పేదలందరూ నేడు 01 తేదీన కలెక్టరేట్ వద్దకు రావాలని అక్కడే దరఖాస్తులు నింపి జిల్లా అధికార యంత్రంగానికి సమర్పించి, నిర్ణీత గడువు పెడతామని, ఆ లోపు పేదలకు ఇండ్లు, ఇండ్ల స్థలాలు ఇవ్వకుంటే ప్రజాసంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని హెచ్చరించారు. జిల్లావ్యాప్తంగా ఉన్న పేదలందరూ దరఖాస్తులు ఇస్తూ కలెక్టరేట్ ముందు పెద్ద ఎత్తున జరిగే ధర్నాలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో కుమార్, లక్ష్మణ్, తిరుపతి మల్లేశం, సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# సదా మీ సేవలో -భువనగిరి రొటేరియన్ గడ్డం జ్ఞానప్రకాశ్ రెడ్డి



Rotary

హైదరాబాద్ 30 జూన్ ప్రజాపాలన: ఇచ్చిన బాధ్యతలు నెరవేర్చాను.సదా మీ సేవలో ఉంటానని హామీ ఇచ్చిన గడ్డం జ్ఞానప్రకాశ్ రెడ్డి.భువనగిరి జిల్లా రోటరీ 2022-23 సంవత్సరం ముగింపు కార్యక్రమంలో గడ్డం జ్ఞానప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ... తేదీ 01.07.2022 నుండి 30.06.2023 నాకు కేటాయించిన బాధ్యతలను మీ అందరి సహాయ సహకారంతో సక్రమంగా నిర్వర్తించానని అన్నారు. తాళ్ల రాజశేఖర్ రెడ్డి గవర్నర్, అన్నే రత్న ప్రభాకర్ ట్రేనర్, కాట్రగడ్డ శరత్ చౌదరి (డి జి ఎన్), డా. ఎంపల్ల బుచ్చిరెడ్డి చైర్మన్ మెంబర్షిప్ ఎక్స్టెన్షన్ తెలంగాణ రీజియన్, మాజి గవర్నర్ డా. తిరుణగారి రంగయ్య గార్లకు ప్రత్యేక ధన్యవాదములు తెలియజేస్తూ.... అదేవిధంగా ఈ సంవత్సరం నా క్లస్టర్ పరిధిలోని క్లబ్బులకు ఫండింగ్ ఇచ్చిన దానశీలులు వరుసగా సద్ది వెంకట్ రెడ్డి, వివేరా హొటల్ ( రోటరీ క్లబ్ భువనగిరి సెంట్రల్ క్లబ్ కు సంచార వైద్య వాహన దాత రూ.4,00,000) గారికి, శ్రీ మేధా నరసింహారావు అధ్యక్షులు, రోటరీ క్లబ్ ఆఫ్ గ్లోబల్ ఛాంపియన్స్, హైదరాబాద్ మరియు క్లబ్ సభ్యుల ద్వారా సంచార వైద్య వాహనమునకు రూ.3,50,000 అందజేసిన దాతలు) మద్ది దివాకర్ రెడ్డి డా. పద్మజ సంతాన సాఫల్య కేంద్రం హబ్సిగూడ, హైదరాబాద్( రోటరీ క్లబ్ అఫ్ భువనగిరి సెంట్రల్, నరసరావుపేట క్లబ్, పర్చూరు సెంట్రల్ క్లబ్, గజ్వేల్ క్లబ్ లకు 100 సిమెంట్ బెంచీలు బహుకరించిన రూ.3,50,000 దాత) డా. ఎంపల్ల బుచ్చిరెడ్డి అధినేత, కేపాల్ బోన్ సెట్టింగ్స్ సెంటర్, ఔషాపూర్, ఘట్కేసర్, హైదరాబాద్( రోటరీ క్లబ్ ఆఫ్ భువనగిరి సెంట్రల్, రోటరీ క్లబ్ ఆఫ్ నరసరావుపేట) 100 సిమెంట్ బెంచెస్ రూ.3,5,000 మరియు అనేక సేవా కార్యక్రమాలకు దాత) గారికి ... నా క్లస్టర్ లో గల అన్ని క్లబ్బుల అధ్యక్ష కార్యదర్శులకు, అవార్డునెట్స్ లో చక్కని ప్రతిభ కనబరిచిన బండారు శ్రీనివాసు రావు, కరిపే నర్సింగ్ రావు(రోటరీ క్లబ్ ఆఫ్ భువనగిరి), సద్ది వెంకట్ రెడ్డి, ఫకీర్ కొండల్ రెడ్డి(రోటరీ క్లబ్ భువనగిరి సెంట్రల్), మందడి వెంకట్ రెడ్డి ,వారాల రామకృష్ణారెడ్డి (రోటరీ క్లబ్ భువనగిరి పోర్ట్), దీకొండ వెంకటేష్, త్రర్ల బాలయ్య, (రోటరీ క్లబ్ అఫ్ యాదగిరిగుట్ట), కత్తుల రవీందర్, మడికంటి కుమార్ (రోటరీ క్లబ్ అఫ్ జనగాం), మందడి జనార్ధన్ రెడ్డి, గుండెబోయిన సైదులు(రోటరీ క్లబ్ ఆఫ్ చిట్యాల) తదితరులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ రోటరీ సంవత్సరంలో రెండు పర్యాయాలు అనగా సెప్టెంబర్ మాసంలో దుబాయ్ పర్యటన, జూన్ మాసంలో శ్రీలంక పర్యటన కి విచ్చేసిన రోటరీ సభ్యులు అందరికీ, అదేవిధంగా మాజీ అధ్యక్షులు, మాజీ కార్యదర్శులకు, అన్ని క్లబ్ ల డైరెక్టర్లకు, గౌరవ సభ్యులకు పేరు పేరునా కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలియజేశారు. అదేవిధంగా నాతోటి అసిస్టెంట్ గవర్నర్ కుంట కరుణా కర్ రెడ్డి, మన మిత్ర క్లబ్స్ అధ్యక్ష కార్యదర్శులు ఏనుగు బాపురెడ్డి, బాబు గౌడ్ (రోటరీ క్లబ్ ఆఫ్ గజ్వేల్), కొత్త నరసింహారెడ్డి, చేనరాజ్ పాండరి ( రోటరీ క్లబ్ ఆఫ్ గజ్వేల్ సెంట్రల్) మరియు నాతోటి అసిస్టెంట్ గవర్నర్స్ అందరికీ, జిల్లా క్యాబినెట్ సభ్యులందరికీ, నాకు సహకరించిన రోటరీ పెద్దలు అందరికీ, ఇన్నర్ వీల్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులకు, భువనగిరి ప్రాంత ప్రజలకు, మాకు సహకరించిన ప్రజా ప్రతినిధుల కు, స్వచ్ఛంద సేవా సంస్థలకు, విశిష్ట వ్యక్తులకు, జిల్లా పాలన యంత్రాంగానికి, నా వాట్సప్, ఫేస్బుక్ మిత్రులకు, రోటరీ అభిమానులకు, భువనగిరి ప్రాంత పత్రికా విలేఖరులు , మాస్ మీడియా మిత్రులందరికీ, మీడియా ఫోటోగ్రాఫర్స్ అందరికి పేరుపేరునా కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలియజేశారు. భావి జీవితం సేవా మార్గంలోనే కొనసాగుతుందని మీ అందరి సహాయ సహకారాలు దీవెనలు ఉంటాయని ఆశిస్తున్నాను అని అన్నారు. అడుగులు వేస్తానని హామీ ఇస్తూ....మీ గడ్డం జ్ఞాన ప్రకాష్ రెడ్డి, అసిస్టెంట్ గవర్నర్, భువనగిరి క్లస్టర్, 3150 రోటరీ జిల్లా.

## బాబు కుటుంబాన్ని పరామర్శించిన ఏలూరి..



కొనిజర్ల, జూన్ 30 (ప్రజాపాలన న్యూస్):మండల పరిధిలోని గుబ్బగుర్తి గ్రామ సర్పంచ్ రోషన్ బేగ్ అన్న బాబు భార్య అకాల మరణం పొందిన విషయాన్ని తెలుసుకొని శుక్రవారం వారి ఇంటికి వెళ్ళి కుటుంబ సభ్యులను ఓదార్చిన మండల పార్టీ ప్రధాన కార్యదర్శి ఏలూరి శ్రీనివాస్ రావు, జిల్లా నాయకులు దొడ్డపనేని రామారావు, మైనేని సుబ్బారావు, గుబ్బగుర్తి సర్పంచ్ రోషన్ బేగ్, లకావత్ దేవేందర్, సాలెబంజర ఉప సర్పంచ్ బానోత్ రవి, దుబ్బన బోయిన వెంకట నరసయ్య తదితరులు ఉన్నారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన కవ్వంపల్లి



శంకరపట్నం జూన్ 30 ప్రజాపాలన రిపోర్టర్: శంకరపట్నం మండలం కేశవపట్నం గ్రామంలో ఇటీవల మరణించిన కుటుంబాలను డిసిసి అధ్యక్షుడు డా. కవ్వంపల్లి సత్యనారాయణ పరామర్శించారు. కేశవపట్నం గ్రామానికి చెందిన పాశం కుమార్(42), మాచమల్ల సుధాకర్(55)లు ఇటీవల వివిధ కారణాలతో మరణించగా నిరుపేద కుటుంబానికి చెందిన ఇరువురి కుటుంబాలను శుక్రవారం కవ్వంపల్లి సత్యనారాయణ పరామర్శించి మృతుల కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు బసవయ్య గౌడ్, బండారి తిరుపతి, మొలంగురి సదానందం, బొజ్జ చంద్రమౌళి, న్యాలం వీరస్వామి, ఎండి హిసాముద్దీన్, బొంగోని శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మ జ్యోతిబాపూలే విగ్రహానికి స్థలం కేటాయించాలి

**తెలంగాణ బీసీ జాగృతి డిమాండ్**



మంచిర్యాల టౌన్, జూన్ 30, ప్రజాపాలన: మంచిర్యాల పట్టణంలోని బెల్లంపల్లి చౌరస్తాలో మహాత్మ జ్యోతిబాపూలే విగ్రహానికి స్థలం కేటాయించి విగ్రహాన్ని ప్రతిష్టించాలని తెలంగాణ బీసీ జాగృతి ఆధ్వర్యంలో మంచిర్యాల మున్సిపల్ కార్యాలయం ఎదుట శుక్రవారం నిరసన వ్యక్తం చేశారు. అనంతరం మున్సిపల్ చైర్మన్ పెంట రాజయ్య కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు నరేడ్ల శ్రీనివాస్ మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరాల నుండి తెలంగాణ బీసీ జాగృతి ఆధ్వర్యంలో అనేకసార్లు బెల్లంపల్లి చౌరస్తాలోని సర్కిల్ లో మహాత్మ జ్యోతిబాపూలే విగ్రహాన్ని ప్రతిష్టించాలని జిల్లా అధికారులకు మున్సిపల్ అధికారులకు వినతి పత్రాలు ఇచ్చిన ఎలాంటి చర్యలు లేనందున ఈ నిరసన కార్యక్రమం చేస్తున్నాం వెంటనే సంబంధిత అధికారులు స్పందించి తగు ఏర్పాట్లు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు వైద్య భాస్కర్ వర్కింగ్ ప్రెసిడెంట్ పొట్టాల మల్లేష్ ప్రధాన కార్యదర్శి బొలిశెట్టి లక్ష్మణ్ జక్కుల రాజు ఉపాధ్యక్షులు బియ్యాల సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఎస్సై సాయికుమార్ ను మర్యాదపూర్వకంగా కలిసిన బీపీ నాయక్




బోనకల్, జూన్ 30 ప్రజా పాలన ప్రతినిధి: మండలంలో నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎస్సై సాయి కుమార్ ను శుక్రవారం రాష్ట్ర ఐటీ సెల్ కన్వీనర్, వైరా అసెంబ్లీ బిజెపి నేత బీపీ నాయక్ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయనను శాలువాతో సత్కరించి పూలమొక్కను బహుకరించారు. అనంతరం ఇరువురు ఇష్టాగోష్టిగా పలు అంశాల పైన చర్చించారు. ఈ కార్యక్రమంలో బీపీ నాయక్ టీం సభ్యులు భూక్యా రమేష్ నాయక్, బాదావత్ సూర్య నాయక్, ముక్కాల కిషోర్, మరీదు మల్లేష్, భూక్య గోపి, గుగులోత్ ధనుష్ తదితరులు పాల్గొన్నారు.

## మన్ మర్రిని మండలంలో ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతాం: జెడ్పీటీసీ పట్నం అవినాష్ రెడ్డి హామీ

ప్రజాపాలన ప్రతినిధి షాబాద్: షాబాద్ మండలం మన్మరి గ్రామంలో పది లక్షల నిధులతో సీసీ రోడ్డు పనులను లిప్రారంభించిన జెడ్పిటిసి పట్నం అవినాష్ రెడ్డి. గ్రామస్తులు సర్పంచ్ సుహాసిని సత్యనారాయణ బిఆర్ఎస్ నాయకుల అభ్యర్థన మేరకు గ్రామంలో పర్యటించి సమస్యలను తెలుసుకుని వెంటనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు ప్రస్తుతం కొనసాగుతున్న ఐదు లక్షల పనులకు తోడుగా, మరో 10 లక్షలు మంజూరు చేస్తామని హామీ ఇచ్చిరు అంగన్వాడి కేంద్రాన్ని పరిశీలించి చిన్నారులకు చాక్లెట్లు పంపిణీ చేసి, సమస్యలు తెలుసుకుని అంగన్వాడీ కేంద్రంలో కరెంట్ సరఫరా లేనందున లక్ష రూపాయల నిధులతో మరమ్మత్తులు పూర్తి చేయాలని, కరెంటు ఏర్పాటు చేయాలని ఆదేశించారు ఈ సందర్భంగా అవినాష్ రెడ్డి మాట్లాడుతూ మండలంలోని ప్రతి గ్రామం అభివృద్ధి చెందాలఅన్నదే ముఖ్య ఉద్దేశంగా ముందుకు సాగుతానని అన్నారు మండలంలోని ప్రతి గ్రామంలో ప్రతి ఒక్క వ్యక్తి సమస్యను నా సొంత సమస్యగా భావించి సాధ్యమైనంతవరకు ఆ సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు అదేవిధంగా ఇప్పుడు ఇచ్చిన పనులను పూర్తి చేసుకొని మళ్లీ భవిష్యత్ ప్రణాళికలను రూపొందించుకుంటే గ్రామాలు ఎంతో అభివృద్ధి పథంలో నడుస్తాయని అన్నారు ఏ ఒక్క గ్రామం త్వరితగతిన అభివృద్ధిని సాధించలేవు విడతలవారీగా పనులను పూర్తి చేసుకొని ఆదర్శ గ్రామాలుగా నిలుస్తున్నాయని అన్నారు మన మన్మరి గ్రామాన్ని కూడా ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడమే తన ముఖ్యదేయమన్నారు ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ నక్క శ్రీనివాస్ గౌడ్ యాస మల్లారెడ్డి సర్పంచ్ సుహాసిని సత్యనారాయణ డిప్యూటీ సర్పంచ్ గోపాల్ టిఆర్ఎస్ సీనియర్ నాయకుడు పాండురంగారావు ఆరిఫ్ ఎంపిటిసి సరళ రామచంద్ర రెడ్డి గ్రామ అధ్యక్షులు కావలి యాదయ్య కోపరేటివ్ బ్యాంకు డైరెక్టర్ కందివనం నరసింహులు గౌడ్ మాజీ కోపరేటివ్ డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి ఉపాధ్యక్షుడు సతీష్ బండ రాజీవరెడ్డి తుల్ శయ్య మాజీ డిప్యూటీ సర్పంచ్ చంద్రశేఖర్ రెడ్డి లాలాపేట బందయ్య శంకరయ్య యాదయ్య గౌడ్ హర్ష కార్తీక్ జి యాదయ్య సారా వెంకటేష్ ఆర్కమల్ల రెడ్డి పుల్లన్నగారి మల్ల రెడ్డి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు







## కాంగ్రెస్ పార్టీ జన గర్జన సభను జయప్రదం చేయండి



అశ్వారావుపేట ప్రజాపాలన ప్రతి నిధి: జులై 2న ఖమ్మం వేదికగా జరగబోయే ప్రజా గర్జన సభ సందర్భంగా, అశ్వారావుపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మొగుళ్ళపు చెన్నకేశవ రావు ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. మల్లు భట్టి విక్రమార్క పీపుల్స్ మార్చ్ పాదయాత్ర ముగింపు సందర్భంగా ఖమ్మం వేదికలో జరగబోయే జనగర్జన సభకు ఏఐసిసి అగ్ర నాయకులు రాహుల్ గాంధీ సమక్షంలో పొంగులేటి శ్రీనివాసరెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారు. ఈ సభకు అశ్వారావుపేట నియోజకవర్గం లోని కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొని జనగర్జన సభను విజయవతం చేయాలని మొగలపు చెన్నకేశవరావు జూపల్లి రమేష్ పిలుపునిచ్చినారు. ఈ కార్యక్రమంలో కోఆప్షన్ సభ్యులు ఎస్కే పాషా, వేముల భారతి. ఎంపీటీసీ వేముల ప్రతాప్, మండల ప్రచార కార్యదర్శి జల్లిపల్లి దేవరాజు,అశ్వారావుపేట సర్పంచ్ రమ్య,వైస్ ప్రెసిడెంట్ రేమెల్ల కేదార్నాథ్ ,జూపల్లి ప్రమోద్, నండ్రూ రమేష్ ,అల్లాడి రామారావు ,కాట్రగడ్డ ఉదయ్, సత్యవరపు బాలయ్య,పోట్ట రాజులు , సింహాచలం ,రత్నాకర్, మేక అమర్నాథ్, వెంకన్న బాబు,సానబోయిన అంజి. ఎంపీటీసీ హరిబాబు, ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ప్రతీ మొక్క బ్రతకాలి.. పచ్చదనం పెంపొందాలి: శ్రీరాంపూర్ ఏరియా జిఎం సంజీవరెడ్డి

మంచిర్యాల టౌన్, జూన్ 30, ప్రజాపాలన: ప్రతీ మొక్క బ్రతకాలి పచ్చదనం పెంపొందాలని శ్రీరాంపూర్ ఏరియా జిఎం సంజీవరెడ్డి అన్నారు. శుక్రవారం శ్రీరాంపూర్ ఏరియా ఆర్కే 5 ఇంక్లైన్ గని లో హరితహారంలో



భాగంగా బలరాం వనంలో గని మేనేజర్ అబ్దుల్ ఖదార్ తో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవ మనుగడకు మొక్కలు ఆధారమని వాటిని పెంచి పర్యావరణ సమతుల్యకత్వం కొరకు ప్రతి ఒక్కరు తోడ్పడాలన్నారు. ఆహారం దుస్తులు నివాసం తో పాటు మానవ కోటికి ప్రాణ వాయువు అయినటువంటి ఆక్సిజన్ కూడా ఎంతో అవసరమన్నారు. ఈ అవసరాలన్నీ దాదాపు మొక్కల నుంచి ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా తీరుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ఏజెంట్ జి వి రెడ్డి అధికారులు కార్మికులు యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మూగబోయిన ఉద్యమ గానం సాయి చందు



సైదాపూర్/ ప్రజా పాలన : జూన్ 30 తెలంగాణ మట్టి బిడ్డ, ప్రజా గాయకుడు, కవి, వగ్గేయకారుడు రాష్ట్ర గిడ్డంగుల కార్పొరేషన్ చైర్మన్ వేద సాయి చందు మరణం బిఆర్ఎస్ పార్టీకి తీరని లోటు అని సర్పంచ్ల ఫోరం అధ్యక్ష, కార్యదర్శులు చందా శ్రీనివాస్ కాయిత రాములు ఆవేదన వ్యక్తం చేశారు. వారు మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర సాధన దిశగా తన పాట ద్వారా ప్రజలను ఉర్రూతలూగించిన సాయి చందు మరణం రాష్ట్ర ప్రజలను తీవ్రంగా కలిసి వేసిందని అన్నారు. దగా పడిన తెలంగాణ బతుకు వెతలను చూసి ధూంధాం వేదికలపై సాయి చందు గొంతుకయ్యాడని అన్నారు. సాయి చందు విద్యార్థి సంఘం నాయకుడిగా ఉంటూనే తెలంగాణ ఉద్యమంలో మమేకమై తన ఆటపాటలతో ఉద్యమానికి ఊపిరి పోశారని అన్నారు.ఎక్కడ సభ జరిగిన ఏమాత్రం ఉత్సాహం తగ్గకుండా సాయి చందు తన ఆటపాటలతో గంటలకొద్దీ ప్రదర్శనలు ఇచ్చేవాడని తెలిపారు. సాయి చందు మరణంతో తెలంగాణ సమాజం గొప్ప ప్రజా కళాకారుని కోల్పోయిందని , ప్రత్యేక తెలంగాణ సాంస్కృతిక ఉద్యమంలో రాష్ట్ర సాధన తర్వాత ప్రగతి గానంలో సాయి చందు పాత్ర మరువలేనిదని వారు అన్నారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నట్లు తెలిపారు.

## బిఆర్ఎస్ నాయకులను కలిసిన మధిర మార్కెట్ కమిటీ చైర్మన్




ఎర్రుపాలెం జూన్ 30 ప్రజాపాలన ప్రతినిధి: నూతనంగా మధిర వ్యవసాయ మార్కెట్ చైర్మన్ గా నియమించిన బోనకల్ మండలం ముష్టికుంట్ల గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బోనకల్ మండల బిఆర్ఎస్ మాజీ మండల పార్టీ అధ్యక్షులు బంధం శ్రీనివాసరావు జులై 3వ తారీఖున ప్రమాణ స్వీకారోత్సవం ఉన్నందున శుక్రవారం ఎర్రిపాలెం మండలం వెళ్లి టిఆర్ఎస్ నాయకులను కలిసి మూడో తారీకు ప్రమాణస్వీకారాన్ని దృష్టిలో పెట్టుకొని ఎర్రుపాలెం మండలంలోని ముఖ్య నాయకులైన మధిర వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్ చావా రామకృష్ణ , మండల పార్టీ అధ్యక్షులు పంబి సాంబశివరావు,కార్యదర్శి యన్నం శ్రీనివాస్ రెడ్డి లను మర్యాదపూర్వకంగా కలిసి మూడో తారీకు జరగబోయే ప్రమాణస్వీకారానికి విచ్చేయగలరని కోరుకుంటూ మండలంలోని ముఖ్యులను కలిసి నారు. అనంతరం ఎర్రుపాలెం సర్పంచ్ మొగిలి అప్పారావు , గుర్రాల పుల్లారెడ్డి ఎంపీపీ దేవరకొండ శిరీష , స్థానిక ఎంపీటీసీ షేక్ మస్తాన్వలి, వివిధ గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలను కలవడం జరిగింది. ఈ కార్యక్రమంలో మధిర వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ కటికల సత్యనారాయణ రెడ్డి , బీసీ నాయకులు రామ బ్రహ్మం , మర్లపాడు ఎర్రుపాలెం మండలం నుంచి డైరెక్టర్లుగా నియమాపురం జరిగిన శీలం కృష్ణారెడ్డి , కాలసాని వెంకటనారాయణ , తలపు విజయబాబు, దేవరకొండ రవి , పులి శిరీష, పల్లె కంటి సుధీర్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా గోరింటాకు సంబరాలు



మంచిర్యాల టౌన్, జూన్ 30, ప్రజాపాలన : ఘనంగా గోరింటాకు సంబరాలను ఆషాడ మాసం పురస్కరించుకుని శుక్రవారం మంచిర్యాల జిల్లా కేంద్రంలో అంగన్ వాడి టీచర్లు నిర్వహించారు. మేరవాడలో జరిగిన సెక్టార్ మీటింగ్ అనంతరం అంగన్ వాడి టీచర్లు తమ చేతులకు గోరింటాకు పెట్టుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆషాడ మాసంలో మహిళలు చేతులకు మైదాకు పెట్టుకోవడం ఆనవాయితీ వస్తోందని మైదాకు ఆరోగ్యానికి ఎంతో మేలు చేసే మైదాకును ఆషాడ మాసంలో అమ్మవారు ఇచ్చే ప్రసాదంగా స్వీకరిస్తారని పేర్కొన్నారు. పిల్లలకు చిన్ననాటి నుండే సంకృతి సంప్రదాయాల పట్ల తల్లిదండ్రులు అవగాహన కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన

సంపాదకీయం

శనివారం 01, జులై 2023

# కొండ కోనల్లో పోడు సంబురం

అడవి బిడ్డల దశాబ్దాల పోరాటం ఫలించింది. కొండకోనల్లో పోడు వ్యవసాయం చేస్తున్న గిరిజనులకు ఇకపై అటవీ భూముల మీద హక్కులు దక్కనున్నాయి. ఈ నెల 30న సీఎం కేసీఆర్ ఆసిఫాబాద్‌లో పట్టాలు ఇచ్చే కార్యక్రమానికి శ్రీకారం చుట్టనున్నారు. పోడు భూములకు పట్టాలు ఇవ్వటంతో పాటు వాటికి రైతుబంధు కూడా అమలు చేస్తామని ఆయన స్పష్టం చేయడంతో గిరిజనుల్లో ఆనందం తాండవిస్తున్నది.నిజానికి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 2006లో కోనేరు రంగారావు భూ కమిటీ సిఫారసులను అమలు చేసి ఉ ంటే ప్రస్తుత సమస్య ఉండేదే కాదు.అప్పుడు 10 లక్షల ఎకరాల వరకు రెవెన్యూ,అటవీ శాఖ మధ్యన భూమి వివాదంలో ఉన్నది. కానీ ఆ సమస్యను పరిష్కరించలేదు. నిజానికి కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లాలో 30,40 ఏండ్ల నుంచి లేని సమస్యలు అటవీశాఖ వాదనల వల్ల 2014 నుంచి పెరిగాయి.ఆదివాసులకు ఏ ప్రభుత్వం కూడా సెంట్ భూమిని కొనుగోలు చేసి ఇచ్చిన దాఖ లా లేదు. కానీ తెలంగాణ ప్రభుత్వం కేసీఆర్ నేతృత్వంలో ఆదివాసులకు పట్టాలు ఇవ్వాలని నిర్ణయించడం గొప్ప పరిణామం. భూమి హక్కు పత్రాల కోసం 2021 నవంబర్ 8 నుంచి డిసెంబర్ 31 దాకా ప్రభుత్వం దరఖాస్తులు స్వీకరించింది. రాష్ట్ర మంత్రి సత్యవతి రాథోడ్ ఆధ్వర్యం లో ఒక సబ్ కమిటీని వేశారు. చాలాచోట్ల జిల్లాలలో పోడు సాగు భూమిని కలుపుకొని కందకా లు తవ్వారు. రాష్ట్రంలోని 12 లక్షల ఎకరాల పోడు భూమికిగాను 4300 గూడేలకు సంబంధించిన 2450 గ్రామాల నుంచి 3,40,000 దరఖాస్తులు వచ్చాయి. 'అటవీ హక్కుల చట్టం-2006' ప్రకారం ఆదివాసులు సాగు చేసుకుంటున్న పోడు భూములకు హక్కుల పత్రాలు ఇవ్వాల్సి ఉన్నది. కానీ దశాబ్దాలుగా సాగు చేసుకుంటున్న భూముల నుంచి ఆదివాసులను ఫారెస్ట్ అధికారులు దౌర్జన్యంగా గెంటివేస్తున్నారు. ఇదే సందర్భంగా ఉమ్మడి ఆదిలాబాద్, ఖమ్మం, వరంగల్ జిల్లాల్లో ఘర్షణలు చోటుచేసుకొన్నాయి.సిర్పూర్ నియోజకవర్గం సార్సలా గ్రామంలో ఇదే జూన్ 30న పోడు, ఆదివాసీ రైతులకు, అటవీశాఖ అధికారులు, సిబ్బంది మధ్యన ఘర్షణ జరిగింది. ప్రస్తుత ఆసిఫాబాద్ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ కోనేరు కృష్ణతో పాటు చాలామంది ఆదివాసులపై కేసులు బనాయించి జైల్లో పెట్టారు. ఎమ్మెల్యే కోనేరు కోనప్ప ఆదివాసుల వైపు నిలబడ్డారు. వారికి మద్దతుగా నిల్చున్నందుకు ఆయనపై ఫారెస్ట్ అధికారులు చాలాకాలం పాటు గుర్రుగా ఉన్నారు..ఫారెస్ట్ అధికారులు నిరుపేద ఆదివాసులను గిరిజనులను చిత్తం వచ్చినట్లు కొట్టడం, దవాఖానల పాలు చేయడం, పసి పిల్లల తల్లులని కూడా చూడకుండా కేసులు పెట్టి జైలు పాలు చేయడం జరుగుతున్నది. వారి భూమి హక్కు మీద అటవీశాఖ అధికారులు, సిబ్బంది ఉక్కుపాదం వేస్తున్నారు. మానవ హక్కుల ఉల్లంఘనకు పాల్పడుతున్నారు. గిరిజనుల ఆందోళనలను, హక్కుల పోరాటాలను అటవీ అధికారుల మీద దాడులుగా, భూ ఆక్రమణలుగా చిత్రీకరిస్తున్నారు.సార్సాలలో తీవ్ర నిర్బంధం ప్రవేశపెట్టిన సమయంలో సీఎం కేసీఆర్ అసెంబ్లీలో ఒక ప్రకటన చేశారు. తాను స్వయంగా సమస్యలున్న జిల్లాలలో పర్యటించి సమస్యను పరిష్కరిస్తానన్నారు. సిర్పూర్ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప ఆదివాసీల వైపు నిలబడి వారి హక్కుల కోసం ప్రశ్నించినందుకు ఆయనను అభినందించారు. నిజానికి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 2006లో 'కోనేరు రంగారావు భూ కమిటీ' సిఫారసులను ప్రభుత్వం అమలు చేసి ఉ ంటే ప్రస్తుత సమస్య ఉండేదే కాదు.అప్పుడు 10 లక్షల ఎకరాల వరకు రెవెన్యూ,అటవీ శాఖ మధ్యన భూమి వివాదం లో ఉన్నది. ఆ సమస్యను పరిష్కరించలేదు. నిజానికి కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లాలో 30, 40 ఏండ్ల నుంచి లేని సమస్యలు అటవీశాఖ వా దనల వల్ల 2014 నుంచి పెరిగాయి. అటవీ శాఖ అనుమతులు లేవంటూ అనేక పనులతో పాటు రోడ్డు పనులు కూడా ఆపే పరిస్థితి వచ్చింది. 'దిందా -చింతల మానేపల్లి' మధ్యన 70 మీటర్ల బ్రిడ్జి నిర్మాణానికి అనుమతి లేదు. ఈ వాగు దాటి వెళుతున్న సందర్భంలో ఒక ఎంబీఏ విద్యా ర్థి వాగులో గల్లంతై మరణించాడు. వాగుపై బ్రిడ్జ్ నిర్మించి ఉంటే ఈ ప్రమాదం జరిగే అవకాశం ఉండకపోవు.నిజానికి సార్సాలలోని 100 ఎకరాలకు ఆదివాసీలకు పట్టాలు ఉన్నాయి. వారందరికీ పాస్‌బుక్స్ ఉన్నాయి. రైతుబంధు వస్తున్నది. దీనికి ట్రెంచ్ కొట్టారు. నిజానికి ఈ ప్రాంతంలో ఖాళీగా ఉన్న భూముల్లో మొక్కలు పెంచాలంటే. ఇక్కడ'డీ'గ్రేడ్ ఏరియా భూములు వేలాది ఎకరాల్లో ఉన్నాయి. కానీ అటవీశాఖ అధికారులు అటు వైపు చూడరు. పోడు వ్యవసాయం చేసుకుంటున్న ఆదివాసిల, గిరిజనుల భూములే వారికి కనిపిస్తాయి. వారే అటవీ శాఖకు టార్గెట్. వారిని పోలీసుల సహాయంతో అడ్డుకుంటారు. భూముల నుంచి తరిమేస్తారు.నిజానికి ఈ రోజు అటవీ శాఖ అధికారులు ఆదివాసీ, గిరిజనుల మీద పోడు వ్యవసాయం, అటవీ భూముల ఆక్రమణల పేరిట చేస్తున్న దాడులు, కేసులు ప్రభుత్వానికి తలనొప్పిగా మారాయి. అందుకే ప్రభుత్వం జోక్యం చేసుకొని సీఎం కేసీఆర్ వ్యక్తిగత పరిశీలన అనంతరం సమస్యను యుద్ధ ప్రాతిపదికన పరిష్కరించాలని నిర్ణయం తీసుకున్నారు!. పోడు భూములకు పట్టాలు ఇచ్చి సర్వ హక్కులను వారికి కల్పించబోతున్నారు! ప్రభుత్వమే ఆదివాసీలకు భూ హక్కులు కల్పిస్తున్నందున అటవీ శాఖాధికారులు సంయమ నం పాటించాలి. ప్రభుత్వం వారికి నిర్దిష్టమైన ఆదేశాలు ఇవ్వాలి. మొత్తానికి జల్, జమిన్, జంగల్ నినాదంతో పోరు నడిపిన ఆదివాసీ బిడ్డ కు మ్రం భీమ్ పుట్టిన జిల్లా అయిన ఆసిఫాబాద్ జిల్లా నుంచి పోడు రైతులకు పట్టాలు ఇవ్వడం అభినందనీయం! ఇక మీదట ఆదివాసులు ప్రశాంతంగా వ్యవసాయం చేసుకునే విధంగా పరిస్థితులను కల్పించాలి. దశాబ్దాల సమస్యను పరిష్కా రం దిశకు తెచ్చిన సీఎం కేసీఆర్‌కు కృతజతలు. ఆదివాసీల హక్కుల కోసం నిర్విరామ పోరు చేసిన ఎమ్మెల్యే కోనప్పకు శుభాకాంక్షలు.

# ఓట్ల కోసం బిజెపి హిందుత్వ కార్డు



వచ్చే ఏడాది జరగనున్న లోక్‌సభ ఎన్నికలలో విజయం సాధించడం కష్టమని నరేంద్ర మోడీకి, బిజెపి కి బాగానే అర్థమవుతున్నది. గత రెండు మూడు నెలలుగా చోటుచేసుకున్న ఘటనలు అందుకు నిదర్శనం. పుల్వామా ఘటనపై మాజీ గవర్నర్, బిజెపి జాతీయ ఆఫీస్ బేరర్ సత్యపాల్ మాలిక్ వెల్లడించిన అంశాలను మొదలుకొని...ప్రభుత్వాన్ని విమర్శించేవారి ఖాతాలను బ్లాక్ చేయని పక్షంలో ట్విటర్‌ను మూసేస్తామని మోడీ ప్రభుత్వం బెదిరింపులకు పాల్పడిందన్న వార్తల వరకు ... ఇదే అంశాన్ని తెలియచేస్తున్నాయి. కర్ణాటక అసెంబ్లీ ఎన్నికలలో ఘోర పరాజయం తన విజయాన్ని పునరావృతం చేయగలదన్న బిజెపి విశ్వాసాన్ని దెబ్బతీసింది. అందుకే వచ్చే ఎన్నికల్లో బిజెపి పెద్దఎత్తున మతం పేరుతో ప్రజలను చీల్చేందుకు ప్రయత్నిస్తుందని పలువురు రాజకీయ పరిశీలకులు, నేతలు అంచనా వేస్తున్నారు. దేశవ్యాప్తంగా జరుగుతున్న ఘటనలు వారు వేసిన అంచనా నిజమేనని నిరూపిస్తున్నాయి. ఉత్తరాఖండ్, మహారాష్ట్ర, బీహార్‌లలో మతపరమైన ఉద్రిక్తతలను సృష్టించి, ప్రజలలో చీలికలు పెంచేందుకు ఆర్ఎస్ఎస్, బిజెపి నాయకత్వం ప్రయత్నిస్తున్నాయి.

వచ్చే లోక్‌సభ ఎన్నికలలో గెలవడానికి మతపరమైన ఉద్రిక్తతలు రెచ్చగొట్టడం మినహా మరో మార్గం లేదన్న నిర్ణయానికి ఆర్ఎస్ఎస్, బిజెపి వచ్చాయని అర్థంచేసుకోవాలి. మోడీ బొమ్మతో మాత్రమే లోక్‌సభ ఎన్నికల్లో గెలవలేమని, కొత్త వ్యూహాలు అవసరమని ఆర్ఎస్ఎస్ దినపత్రిక 'ఆర్గనైజర్' పేర్కొనడాన్ని మరచిపోరాదు. అంటే ఆర్ఎస్ఎస్, బిజెపిలు ఉద్దేశపూర్వకంగానే మత ఘర్షణలు, అల్లర్లు సృష్టిస్తున్నాయని అర్థంచేసుకోవాలి. ఉత్తరప్రదేశ్ లోని ముజఫర్‌నగర్‌లో మాదిరిగా పెద్ద ఎత్తున మత ఘర్షణలుగా కాకుండా...చిన్న చిన్న మత ఘర్షణలను వ్యాప్తి చేసి జనాభాను మత ప్రాతిపదికన విభజించి మెజారిటీ హిందూ ఓట్లను కూడగట్టాలన్నది బిజెపి పన్నాగం. ఉత్తరాఖండ్‌లో గత రెండు వారాలుగా జరుగుతున్న సంఘటనలు భారత రాజ్యాంగానికి, అందులో పేర్కొన్న లౌకికవాదానికి, ప్రజాస్వామ్యానికి, స్వేచ్ఛకు విరుద్ధమైనవి. పద్నాలుగేళ్ల హిందూ బాలిక కిడ్నాప్‌తో కేసు మొదలైంది. బాలికను కిడ్నాప్ చేసిన మోటార్ సైకిల్ మెకానిక్ జితేంద్ర సైనీని, పురోలా వ్యాపారి ఉబైద్ ఖాన్‌ను అరెస్టు చేశారు. ఈ ఘటనను 'లవ్ జిహాద్'గా చిత్రీకరించి పురోలా లోని సంఘ్‌పరివార్ శక్తులు ముస్లింల వేట ప్రారంభించాయి. బాలికను అపహరించేందుకు ప్రయత్నించిన ఇద్దరు యువకుల్లో ఒకరు హిందువు అయినప్పటికీ 'లవ్ జిహాద్'గా వర్గీకరించి రాజకీయ లబ్ధి పొందేందుకు సంఘ్ పరివార్ ప్రయత్నిస్తోంది.

'ముస్లింలు లేని ఉత్తరాఖండ్' అనే అత్యంత ప్రమాదకరమైన నినాదాన్ని ఇక్కడి సంఘ్ పరివార్ లేవనెత్తుతోంది. ఇక్కడ లవ్ జిహాద్‌ను 'వాణిజ్య జిహాద్'గా ప్రచారం చేస్తోంది. వ్యాపార రంగంలో హిందువులు మాత్రమే సరిపోతారు, ముస్లింలు లేదా ఇతర మతాల వారు అవసరం లేదనే నినాదం ఉత్తరాఖండ్ నుండి వస్తోంది.

రాజధాని డెహ్రాడూన్ నుండి 140 కి.మీ దూరంలో ఉత్తర కాశీకి సమీపంలో ఉన్న ఒక చిన్న పట్టణం పురోలా. ఇది కేవలం 5000 మంది జనాభా ఉన్న నగర పంచాయతీ. ఇక్కడ దాదాపు 650-700 చిన్న, పెద్ద దుకాణాలు ఉన్నాయి. వాటిలో 45 మాత్రమే ముస్లింలవి. ఇక్కడ ముస్లింలు 200 లోపే ఉన్నారు. ప్రస్తుతం వారిని ఖాళీ చేయించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. వీరిలో ఎక్కువ మంది యాభై ఏళ్లకు పైగా అక్కడే నివసిస్తున్నారు. 'దేవభూమి రక్షా అభియాన్' అనే హిందుత్వ సంస్థ ఈ నెల పదిహేనవ తేదీలోగా ముస్లిం వ్యాపారస్తులందరినీ ఖాళీ చేయాలని నోటీసు జారీ చేసింది. 42 మంది ఇప్పటికే ఖాళీ చేశారు. ఏడుగురైతే అన్నీ సర్దుకుని పురోలా నగరానికి వీడ్కోలు పలికినట్లు మీడియా కథనాలు చెబుతున్నాయి. మరికొందరు డెహ్రాడూన్, సమీప పట్టణాల్లోని బంధువుల ఇళ్లలో భయంతో జీవిస్తున్నారు. ముస్లిం దుకాణాలపై నల్ల గీతలతో గుర్తించి సోదాలు చేసి ధ్వంసం చేసినట్లు నివేదికలు ఉన్నాయి.

ఇతర మతాల వారు బిజెపి తో అంటకాగితే సంఘ్ పరివార్ దాడుల నుంచి తప్పించుకోవచ్చని ఎవరూ అనుకోవద్దన్న సందేశాన్ని కూడా ఉత్తరాఖండ్ పంపుతోంది. 2017లో బిజెపి అధికారంలోకి రాగానే పురోలాలో బట్టల వ్యాపారి సాహిద్ మాలిక్ బిజెపిలో చేరారు. బిజెపి మైనారిటీ మోర్చా నాయకుడయ్యాడు. అయితే, సంఘ్ పరివార్ ముస్లిం వ్యాపారులను ఖాళీ చేయించాలని నిర్ణయించినప్పుడు, సాహిద్ మాలిక్ ప్రాణాలను కాపాడుకోవడానికి తన దుకాణాన్ని మూసివేసి పురోలా నుండి పారిపోవాల్సి చ్చింది. మణిపూర్‌లో క్రైస్తవ బిజెపి మంత్రులు, ఎమ్మెల్యేల ఇళ్లకు సంఘ్ పరివారీయులే నిప్పు పెట్టారు. కేరళలో బిజెపి కి దగ్గరవ్వాలని తహతహలాడుతున్న వారికి ఇది గుణపాఠం కావాలి.

బిజెపి చర్యలను వ్యతిరేకిస్తే ముస్లింలకు అనుకూలమన్న అపవాదును మోయాల్సి వస్తుందని కాంగ్రెస్ నేతలు మౌనంగా ఉంటున్నారని 'న్యూస్ క్లిక్' వార్తా కథనం పేర్కొంది. పురోలా లోని ముస్లిం వ్యాపారులను తొలగించడానికి సంబంధించి కాంగ్రెస్ ఏమాత్రం స్పందించలేదని ఆ కథనం చెబుతోంది. ఉత్తరాఖండ్‌లో 'లవ్ జిహాద్', 'ట్రేడ్ జిహాద్' మాత్రమే కాకుండా 'మజర్ జిహాద్' (ల్యాండ్ జిహాద్) కూడా మొదలైంది. ఇప్పటికే 325 మసీదులను అనధికార భూమిలో ఏర్పాటు చేశారంటూ బుల్డోజర్లతో కూల్చివేశారు. వెయ్యికి పైగా అక్రమ మసీదులు ఉన్నాయని, వాటిని కూల్చివేస్తామని బిజెపి ప్రభుత్వం చెబుతోంది. అంటే రాష్ట్రంలో ముస్లింలు ఏ విధంగానూ జీవించలేని పరిస్థితి నెలకొంది. కాంగ్రెస్ హయాంలోనే ఈ అక్రమ మసీదులు వచ్చాయని బిజెపి ఆరోపిస్తోంది. అయితే దీనిపై స్పందించేందుకు కూడా కాంగ్రెస్ సిద్ధంగా లేదు. ఇది కాంగ్రెస్ మెతక హిందుత్వ ధోరణిని తెలియజేస్తోంది. గుజరాత్, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాల మాదిరిగానే ఉత్తరాఖండ్ కూడా హిందూ మత ప్రయోగశాలగా మారుతోంది. 2024లో మోడీ మళ్లీ అధికారంలోకి వస్తే హిందూ రాష్ట్ర ప్రకటన ఉంటుందనడానికి ఇదొక స్పష్టమైన సంకేతం.

మహారాష్ట్రలో కూడా ఆర్ఎస్ఎస్-బిజెపి గ్రూపు ఉద్దేశపూర్వకంగానే మత ఘర్షణలు సృష్టిస్తోంది. ఔరంగజేబు, టిప్పు సుల్తాన్‌లను కొనియాడుతూ కొందరు సోషల్ మీడియాలో చేసిన పోస్ట్‌లను సాకుగా చూపి కొల్హాపూర్, బీడ్, అహ్మద్‌నగర్‌లలో మతపరమైన ఉద్రిక్తతలు సృష్టించాయి. మూడు నెలల్లో ఎనిమిది నగరాల్లో మత ఘర్షణలు జరిగాయి. మరోవైపు ఇలాంటి విధ్వంసాలను అరికట్టాల్సిన ప్రభుత్వం ప్రజలను వీధిన పడేస్తూ ఉద్రిక్తతలను పెంచే ప్రయత్నం చేస్తోంది. మహారాష్ట్ర హోం శాఖ బాధ్యతలు నిర్వహిస్తున్న దేవేంద్ర ఫడ్నవిస్ ప్రకటనను దీనికి ఉదాహరణగా చెప్పుకోవచ్చు. రాష్ట్రంలో అల్లర్ల వాతావరణం నెలకొనడానికి కారణం ఔరంగజేబు వారసులు ఇంకా ఇక్కడ వుండడమేనని ఫడ్నవిస్ పేర్కొన్నారు. దీనినిబట్టి అల్లర్లు సృష్టించేందుకు సంఘ్ పరివార్ పన్నిన పథకమే ఇదని రుజువైంది.

'గత కొన్ని నెలలుగా రాష్ట్రంలో జరుగుతున్న అనేక సంఘటనలు మతతత్వ దూకుడును మరింతగా ఉధృతం చేసేందుకు ఒక పథకం ప్రకారం ప్రయత్నిస్తున్నట్లుగా వుందని ఈ నెల 12వ తేదీన 'ది హిందూ' దినపత్రిక మొదటి పేజీలో రాసిన ప్రత్యేక కథనంలో పేర్కొంది. చిన్నచిన్న ఘటనలను ప్రస్తావిస్తూ సామాన్యుల జీవనం అగమ్యగోచరంగా మార్చే యత్నాలు జరుగుతున్నాయని ఆ పత్రిక పేర్కొంది. బిజెపి-షిండే గ్రూపు శివసేన ప్రభుత్వానికి కాంగ్రెస్-ఎన్‌సిపి-ఉద్ధవ్ శివసేన కూటమి నుంచి గట్టి సవాలు ఎదురవుతోంది. మతపరమైన ఉద్రిక్తతలను సృష్టించడానికిది సులభమైన మార్గమిది. బీహార్ లోనూ బిజెపి ఇదే తరహాలో ప్రయత్నాలు ప్రారంభించింది. అయితే, ఉత్తరాఖండ్‌లో మాదిరిగా మహారాష్ట్రలో విజయం సాధించలేదు. కేరళలో కూడా ఆ విధమైన ఎత్తుగడలను నిరోధించేందుకు అప్రమత్తంగా వుండాల్సిన అవసరముంది.

# ప్రభుత్వ బీమా రంగ పరిరక్షణే లక్ష్యంగా....

ఏఐఐఇఏ గత ఏడు దశాబ్దాలుగా సైద్ధాంతిక పునాదితో ఇన్సూరెన్స్ ఉద్యోగుల ఉద్యమాన్ని ప్రజాఉద్యమంతో అనుసంధానం చేస్తూ, ఎదురైన సవాళ్ళను అధిగమిస్తూ ప్రస్థానాన్ని కొనసాగిస్తోంది. ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా తన పోరాటాన్ని కొనసాగించటం, ఎల్‌ఐసిలో వాటాల ఉపసంహరణ కాకుండా కాపాడుకోవడం, పాలసీదారుల ప్రయోజనాలను ఎల్‌ఐసి సంరక్షిస్తుందని భరోసా ఇవ్వడం, వారి ప్రయోజనాల పరిరక్షణకు ట్రేడ్ యూనియన్ ఉద్యమ ప్రస్థానాన్ని కొనసాగించడం ఏఐఐఇఏ నేటి లక్ష్యంగా వుంది. 'ఒంటరితనం నుండి సంఘటిత దిశగా' అనే నినాదంతో 'ఆల్ ఇండియా ఇన్సూరెన్స్ ఎంప్లాయిస్ అసోసియేషన్' (ఏఐఐఇఏ) 1951 జులై 1వ తేదీన ఆవిర్భవించింది. ఇన్సూరెన్స్ రంగ జాతీయీకరణ కోరుతూ మొదటి సమావేశంలోనే తీర్మానాన్ని ఆమోదించి...ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీలను అన్నింటిని కలిపి జాతీయీకరణ చేసి 'లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా'గా ఏర్పాటు చేసేలా పోరాడిన చైతన్యపూరిత చరిత్ర 'ఏఐఐఇఏ'ది. ఈ జనవరిలో కలకత్తాలో జరిగిన ఏఐఐఇఏ జాతీయ మహాసభలో సిఐటియు జాతీయ ప్రధాన కార్యదర్శి కాఎం తపన్‌సేన్ సందేశమిస్తూ... జీతభత్యాల గురించి, ఉద్యోగ భద్రత గురించి చర్చించుకోవడం సాధారణంగా మహాసభలలో జరుగుతుంటుంది. కానీ, సామాజిక స్పృహగల ఒక సంఘంగా సమాజంలోని రుగ్మతలకు కారణాలను చర్చించి వాటిని నివారించేం దుకు అన్ని వర్గాలతో కలిసి ఏ విధంగా పోరాటం చేయాలో చర్చించటం ఏఐఐఇఏ విశిష్టత' అని పేర్కొనటం గమనార్హం. ఏఐఐఇఏ తొమ్మిదవ మహాసభ 1978లో కలకత్తాలో జరిగినప్పుడు సోషలిజం స్థాపనే మన లక్ష్యమనే తీర్మానాన్ని ఏకగ్రీవంగా ఆమోదించిన చరిత్రాత్మక నేపథ్యం వుంది. అప్పటి ఎమర్జెన్సీకి కారణమైన ఇందిరా గాంధీ ప్రభుత్వానికి దేశ ప్రజలు చరమగీతం పాడి దేశ ప్రజాస్వామ్యంపై నమ్మకం, విశ్వాసం పాదుగొల్పిన గొప్ప సందర్భమది. ఎల్‌ఐసిని ఐదు ముక్కలుగా విభజన చేయాలన్న బిల్లుకు వ్యతిరేకంగా ఏఐఐఇఏ సాగించిన పోరాటాన్ని పార్లమెంట్‌లో ప్రతిబింబించేలా వామపక్షాలు గొప్ప కృషి చేశాయి. ఏఐఐఇఏ సంయుక్త కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహించిన కాఎం సునీల్ మైత్రా అప్పటి పబ్లిక్ ఎకౌంట్స్ కమిటీ చైర్మన్‌గా పనిచేశారు. నాటి ప్రధాని రాజీవ్ గాంధీని కలిసి ఎల్‌ఐసి విభజన బిల్లు దేశ సమగ్రతకు ఏ విధంగా విఘాతం కలిగిస్తుందో వివరించి ఆ బిల్లును పార్లమెంట్ నుంచి విరమించుకునేలా చేయడం యూనియన్ పోరాట ప్రస్థానంలో మరొక ముఖ్య ఘట్టం. జాతీయ ఇన్సూరెన్స్ రంగాన్ని పరిరక్షించటానికి ఏఐఐఇఏ ఏడు దశాబ్దాలుగా నిరంతర పోరాటాన్ని కొనసాగించింది. 'ప్రజల సొమ్ము ప్రజల శ్రేయస్సు కోసమే' అనే ఇన్సూరెన్స్ జాతీయీకరణ లక్ష్యాల సాధన కోసం ప్రచార, పోరాట కార్యాచరణతో నిరంతరం సైద్ధాంతిక నిబద్ధతతో పయనించింది. ఎమర్జెన్సీ కాలంలోనే ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణకు గొంతెత్తి నినదించింది. ఎల్‌ఐసిని 5 స్వతంత్ర ప్రతిపత్తిగల కార్పొరేషన్‌గా విభజించాలన్న నాటి ప్రభుత్వ ప్రయత్నాలకు, మల్హోత్రా కమిటీ, బీమా రంగ సంస్కరణలు, ప్రైవేటీకరణ వంటి అంశాలకు వ్యతిరేకంగా కోటి యాభై లక్షల సంతకాల సేకరణతో విస్తృత ప్రజాభిప్రాయాన్ని కూడగట్టింది. బీమా రంగ ప్రైవేటీకరణ ప్రతిపాదనలకు వ్యతిరేకంగా 'పీపుల్స్ పిటిషన్' పేరుతో వాటిని పార్లమెంట్‌కు సమర్పించడం వంటి ప్రచార ఆందోళనా ఉద్యమాలను చేపట్టింది. ఎల్‌ఐసి, ఇన్సూరెన్స్ చట్టసవరణ బిల్లుకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా వివిధ రాజకీయ పార్టీల పార్లమెంట్ సభ్యులను కలిసి వివరించి పార్లమెంట్‌లో అనేక సార్లు జాతీయ ఇన్సూరెన్స్ రంగ పరిరక్షణ కోసం చర్చ జరిగేలా కృషి చేసింది. ప్రభుత్వం చేపడుతున్న ప్రైవేటీకరణ విధానాలపై జాతీయ కార్మిక సంఘాలతో కలిసి సమ్మెలలో పాల్గొని సమర శంఖం పూరించింది. దీంతోపాటు వేతన సవరణలు, పెన్షన్ సాధనతో సహా అనేక సౌకర్యాలు, సదుపాయాలను సాధించి మెజారిటీ ఉద్యోగుల మన్ననలు పొందింది.ఎల్‌ఐసి, జాతీయ సాధారణ బీమా పరిశ్రమల వ్యవస్థాగత లక్ష్యాలను పరిరక్షించడం, విశాల ఉద్యోగుల ఐక్యతను కాపాడడం, ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీల పోటీని ఎదుర్కొని సంస్థను మార్కెట్ లీడర్‌గా నిలపడం, ప్రభుత్వ ప్రైవేటీకరణ, డిజిన్వెస్ట్‌మెంట్ విధాన ప్రభావం నుంచి జాతీయ బీమా రంగాన్ని కాపాడుకోవడం, ఎల్‌ఐసి-ఐపీఓ అనంతర పరిణామాలపై పట్టాదారులకు భరోసా కల్పించడం వంటి అనేక రూపాలలో నేడు ఏఐఐఇఏ బహుముఖ సవాళ్ళను ఎదుర్కొంటోంది. ప్రస్తుత సవాళ్ళు గతంలో ఎదుర్కొన్న వాటి కంటే పెద్దవి. ప్రభుత్వం అనుసరిస్తున్న నయా ఉదారవాద విధానాల ప్రభావమే ఇందుకు కారణం. ప్రజాస్వామిక భిన్నాభిప్రాయాన్ని, ప్రశ్నించే తత్వాన్ని ఆహ్వానించే పరిస్థితి కూడా నేడు లేదు. ఏఐఐఇఏ గత ఏడు దశాబ్దాలుగా సైద్ధాంతిక పునాదితో ఇన్సూరెన్స్ ఉద్యోగుల ఉద్యమాన్ని ప్రజాఉద్యమంతో అనుసంధానం చేస్తూ ఎదురైన సవాళ్ళను అధిగమిస్తూ ప్రస్థానాన్ని కొనసాగిస్తోంది. ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా తన పోరాటాన్ని కొనసాగించటం, ఎల్‌ఐసిలో వాటాల ఉపసంహరణ కాకుండా కాపాడుకోవడం, పాలసీదారుల ప్రయోజనాలను ఎల్‌ఐసి సంరక్షిస్తుందని భరోసా ఇవ్వడం, వారి ప్రయోజనాల పరిరక్షణకు ట్రేడ్ యూనియన్ ఉద్యమ ప్రస్థానాన్ని కొనసాగించడం ఏఐఐఇఏ నేటి లక్ష్యంగా వుంది. పాలక వర్గాల మతతత్వ, విచ్ఛిన్నకర పోకడలను, కార్మిక చట్టాల మార్పుల వంటి విధానాలను తిప్పికొట్టాలి. ఇన్సూరెన్స్ పరిశ్రమలో ఉద్యోగుల ఐక్యతకే పరిమితం కాక, విశాల కార్మిక వర్గ ఐక్యత-నిర్మాణం కోసం, రాజ్యాంగ హక్కుల పరిరక్షణ కోసం కృషి చేయాలి. ఈ లక్ష్యాల సాధనకు ఏఐఐఇఏ 73వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా పునరంకిత మవ్వడం దేశవ్యాప్తంగా ఇన్సూరెన్స్ ఉద్యోగుల నేటి కర్తవ్యం.

## సిమ్లా టూ బెంగళూరు

# టార్గెట్ 2024

న్యూఢిల్లీ, జూన్ 30, :టార్గెట్ 2024గామరోసారి కలిసేందుకు రెడీ అవుతున్నారు. బీజేపీని గద్దె దించడమే లక్ష్యంగా మరోసారి కలిసేందుకు సిద్ధమవుతున్నారు. అయితే ముందు అనుకున్నట్లుగా సిమ్లా కాకుండా కాంగ్రెస్ అధికారంలో ఉన్న రాష్ట్రంలో పెట్టేందుకు ప్లాన్ చేశారు. మోదీకి వ్యతిరేకంగా ప్రధాన ఎజెండాగా విపక్షాలు రెండోసారి కలుస్తున్నాయి. ఈ భేటీలో 17కుపైగా పార్టీలు పాల్గొన్ననున్నాయి. ఒకే మాట, ఒకే బాట అన్నట్టుగా విపక్ష నేతలంతా గళం విప్పుతున్నారు. తమ పార్టీ సిద్ధాంతాలు వేరైనా బీజేపీని ఓడించడమే ప్రస్తుతమున్న ఏకైక లక్ష్యమని అంటున్నారు. విపక్షాల ఐక్యత తదుపరి సమావేశం ఇప్పుడు బెంగళూరులో జూలై 13-14 తేదీల్లో జరగనుంది. ఈ విషయాన్ని ఎన్సీపీ అధినేత శరద్ పవార్ ప్రకటించారు. ముందుగా ఈ సమావేశం జూలై 10-12 తేదీల్లో సిమ్లాలో జరగాల్సి ఉంది. పూణెలో జరిగిన ఓ కార్యక్రమంలో జూన్ 23న జరిగిన సమావేశాన్ని పవార్ ప్రస్తావిస్తూ.. పాట్నాలో విపక్షాల సమావేశం తర్వాత ప్రధాని నరేంద్ర మోదీ ఆందోళనకు గురయ్యారని ప్రకటిచారు. బీహార్ రాజధాని పాట్నాలో జరిగిన ఈ సమావేశంలో 15 ప్రతిపక్ష పార్టీల నేతలు పాల్గొన్నాయి. ఈ సమావేశానికి అన్ని పార్టీల నేతలు సంఘీభావం తెలిపాయి. ఈ క్రమంలోనే 2024 లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీని ఓడించేందుకు ప్లాన్ చేశాయి. ఈ సమావేశం తర్వాత, వచ్చే నెల అంటే జూలైలో సిమ్లాలో విపక్షాల ఐక్యత తదుపరి సమావేశం జరుగుతుందని ముందే ప్రకటించాయి. కానీ ఇప్పుడు అంతా కలుసుకునే స్థలం మాత్రం మారింది. ఇప్పుడు ఈ సమావేశం సిమ్లాలో కాకుండా బెంగళూరులో జరుగుతుందని తాజాగా పవార్ ప్రకటించారుసమావేశానంతరం బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్ మాట్లాడుతూ నేతలందరితో మంచి సమావేశం జరిగిందని అన్నారు. విపక్షాలన్నీ కలిసి ఎన్నికల్లో పోటీ చేయాలని నిర్ణయించుకున్నాయి. ఈ సమావేశానికి పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ, ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్, కాంగ్రెస్ నేత మల్లికార్జున్ ఖర్గే, రాహుల్ గాంధీ, పీడీపీ అధినేత్రి మెహబూబా ముఫ్తీ, ఎన్సీపీ అధినేత శరద్ పవార్ సహా పలువురు ప్రతిపక్ష నేతలు హాజరయ్యారు. విపక్షాల ఐక్య సమావేశం అనంతరం ఆర్డినెన్స్ విషయంలో ఆమ్ ఆద్మీ, కాంగ్రెస్ మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. కాంగ్రెస్ హాజరయ్యే సభలో మేం ఉండబోమని ఆప్ ప్రకటన విడుదల చేసిన సంగతి తెలిసిందే. అయితే, ఆర్డినెన్స్‌పై కాంగ్రెస్ తన వైఖరిని స్పష్టం చేయాలని ఆమ్ ఆద్మీ పార్టీ డిమాండ్ చేసింది. మరోవైపు విపక్షాల ఐక్యవేదికపై బీజేపీ నేతలు విరుచుకుపడ్డారు. వీరిది స్వార్థ కూటమి అని మండిపడ్డారు. విపక్ష పార్టీలకు ఎవరి ఆలోచన వారికి ఉందని విమర్శించింది.

# తెరపైకి యూనిఫాం సివిల్ కోడ్


మధ్యప్రదేశ్‌లో ఎన్నికలకు ముందు ప్రధాని నరేంద్ర మోడీ చేసిన వ్యాఖ్యలతో యూనిఫాం సివిల్ కోడ్ (యుసిసి) రాజకీయ చర్చను మళ్లీ రాజుకుంది. భారతదేశం రెండు చట్టాలపై నడుచుకోదని, ఏకరూప పౌర నియమావళి రాజ్యాంగంలో భాగమని ప్రధాని మోదీ అన్నారు. యూసీసీ పేరుతో ప్రజలను రెచ్చగొడుతున్నారు. దేశం రెండు (చట్టాలు)పై ఎలా నడుస్తుంది? రాజ్యాంగం కూడా సమాన హక్కుల గురించి మాట్లాడుతుంది.. సుప్రీంకోర్టు కూడా యూసీసీని అమలు చేయాలని కోరింది. ప్రతిపక్షాల ప్రజలు ఓటు ఆడుతున్నారు. బ్యాంకు రాజకీయాలు'' అని ఆయన అన్నారు. అనేక రాష్ట్రాల్లో ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో రాజకీయ ప్రయోజనాల కోసం ప్రధాని మోదీ యూసీసీ అంశాన్ని లేవనెత్తారని పలువురు ప్రతిపక్ష నేతలు ఆరోపించడంతో ప్రధాని ప్రకటన దేశవ్యాప్తంగా చర్చకు దారితీసింది. యూనిఫాం సివిల్ కోడ్.. దేశానికి దిక్సూచిగా, భిన్నత్వంలో ఏకత్వానికి కేరాఫ్‌గా మారనుంది. ఇకపై ఒకే దేశం ఒకే చట్టం. దారి తప్పిన మత చట్టాల విశృంఖలత్వాన్ని కట్టుముడితో బంధించడానికి యూనిఫాం సివిల్ కోడ్ అందుబాటులోకి రానుంది. భిన్నత్వంలో ఏకత్వం భారత్ కేరాఫ్. ప్రపంచంలో ఏ దేశానికి లేని ఓ ప్రత్యేకత అది. అయితే.. ఇప్పుడు ఇది సన్నగిల్లుతోంది. జనాభా, మతాల ఆధారంగా ఉన్న చట్టాలు దీనికి తూట్లు పొడుస్తున్నాయి. ఇది గమనించిన బీజేపీ సర్కార్ దేశంలో కొత్త నిర్ణయానికి నాంది పలికింది. వన్ నేషన్ వన్ కార్డ్. తీసుకొచ్చినట్టే.. ఇప్పుడు యూనిఫాం సివిల్ కోడ్ తీసుకురానుంది. దేశంలో మతం,




కులం, వర్గం, వర్ణం, ప్రాంతాలకు అతీతంగా ఈ యూనిఫాం సివిల్ కోడ్‌ను ప్రవేశ పెట్టనుంది. ఇది అభివృద్ధి చెందిన దేశాల్లో ఎప్పటినుంచో ఉంది. అయితే.. గతంలోనే కాంగ్రెస్ ఈ కోడ్‌ను తెద్దామని చూసినా.. ఓటు బ్యాంకు రాజకీయాల కోసం .. దానిని పక్కనపెట్టింది. తాజాగా మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా దేశ వ్యాప్తంగా యూనిఫాం సివిల్ కోడ్ తీసుకురావాల్సిన అవసరం ఎంతైనా ఉందని కేంద్ర సర్కార్ యోచిస్తోంది. ఏ మతానికి తగినట్టు ఆ మతానికి చట్టాలు రూపొందించుకుంటూ పోవడంతో సమాన న్యాయం జరగటం లేదన్నది సమాజం నుంచి ఎదురవుతున్న సమాధానం. ఇది అనేక సార్లు న్యాయవాదుల నుంచి వినిపించిన వాస్తవమే. అయితే అది ఆయా మతాల, జనాభా ఆధారంగానే పట్టాలెక్కడం లేదన్నది కాదనలేని వాస్తవం. సమస్య తలెత్తినప్పుడు న్యాయస్థానాల వరకూ రాకుండా.. వారి మత గ్రంధాల ఆధారంగా.. మత చట్టాలను ఫాలో అవుతున్నారు. ఆ కేసులో పరమతస్తులు ఉంటే.. వారికి అన్యాయమే జరుగుతుంది. ఆ సమయంలో.. యూనిఫాం సివిల్ కోడ్ అమలు ఆవశ్యకత అవసరం ఎంతైనా ఉందన్నది స్పష్టమవుతోంది. భారతదేశం సెక్యులర్ స్టేట్ అని చెప్పుకున్నప్పుడు అన్ని మతాలకు, అన్ని వర్గాలకు కలపి ఒకే చట్టాన్ని అమలు చేయాల్సిన అవసరం ఉంది. నిజానికి రాజ్యాంగం రూపొందించినప్పుడు సెక్యులర్ అనే పదం లేదు. 42 అమెండ్‌మెట్ ప్రకారం.. 1976లో ఇందిరాగాంధీ ప్రభుత్వంలో దాన్ని రాజ్యాంగంలో చేర్చారు. రాజ్యాంగంలో అయితే.. చేర్చారు కానీ సెక్యులర్ వ్యవస్థలో పాటించాల్సిన అంశాలను.. చేయాల్సిన న్యాయాన్ని మాత్రం చేయలేదు. సెక్యూలర్ అనే పదం చేర్చినప్పుడు మత ప్రతిపాదికన ఉన్నచట్టాలను కాంగ్రెస్ ఎందుకు రద్దు చేయలేదు? అనే ప్రశ్న బీజేపీ ఎక్కువగా సంధిస్తోంది. ఓట్ల కోసం.. కాంగ్రెస్ స్వార్థపూరితంగా వ్యవహరించింది కాబట్టే.. సమన్యాయానికి ఇంకా దూరమవుతున్నారనే అంశాన్ని బీజేపీ లేవనెత్తింది. దేశంలో పౌరుల వ్యక్తిగత చట్టాలను మతం, కులం, లింగం, వర్గంతో సంబంధం లేకుండా.. పౌరులందరికీ సమానంగా వర్తించే ప్రతిపాదనను బీజేపీ ప్రభుత్వం ప్రకటించింది. ఒకే దేశం ఒకే చట్టం.. అనే నినాదానికి పిలుపునిచ్చింది. ఇప్పటికే వ్యక్తిగత చట్టాలు పబ్లిక్ నుండి వేరయ్యాయి. దాదాపు ఐదారు వ్యక్తిగత.. మత సంబంధ చట్టాలను దేశంలోని ప్రజలు పాటిస్తున్నారు. ముస్లిం లా.. హిందూ లా.. క్రిస్టియన్ లా.. పర్షియన్ లా.. నేషనల్ లా.. ఇలా ఏ మతానికి చెందిన వారు ఆ మతానికి చెందిన చట్టాలనే పాటిస్తున్నారు. ఇది చెప్పటానికి చూడటానికి మతపరమైనదే అయినా.. సమాజం దృష్టిలోకి వచ్చేసరికి అవి దిద్దుకోలేని పెద్దపెద్ద తప్పులుగా కనిపిస్తున్నాయి. బీజేపీ ప్రతిపాదించిన ఈ యూనిఫాం సివిల్ కోడ్.. ముస్లిం జనాభాకు చెక్ పెట్టడానికి అన్న విమర్శలు లేకపోలేదు. అయితే, ఆ విమర్శల్లో అంగీకరించాల్సిన వాస్తవం కూడా దాగి ఉంది. ముస్లిం మహిళలకు లబ్ధి చేకూర్చేందుకే బీజేపీ దీనిని తీసుకొస్తుంది. గతంలోనూ ట్రిపుల్ తలాక్ రద్దు చేసి అనేక మంది ముస్లిం మహిళలకు స్వేచ్ఛనిచ్చారు. ఇప్పుడు దీనితో బహుభార్యత్వం కూడా రద్దు చేస్తే.. వారికి మరింత లబ్ది చేకూరనుంది. ఇప్పటికే బహుభార్యత్వాన్ని అంతం చేయడానికి సాధ్యాసాధ్యాలను పరిశీలించుటకు నలుగురు సభ్యుల కమిటీని అస్సాంలో సీఎం హిమంత బిశ్వశర్మ ఏర్పాటు చేశారు. ఇప్పటికే అస్సాంలో లవ్ జీహాద్‌కు వ్యతిరేకంగా చర్యలు తీసుకున్నామని.. దాదాపు 600 మదర్సాలను మూసేశామని.. మరో 300 మదర్సాలను బంద్ చేస్తామన్నారు. అయితే దీనిపై ఎంఐఎం అధ్యక్షుడు అసదుద్దీన్ అస్సాంలో యూనిఫాం సివిల్ కోడ్ అమలు చేయగలరా? అంటూ ప్రశ్నిస్తున్నారు. ఇప్పటివరకు బీజేపీ చట్టాల విషయంలో చెప్పి మరీ చేసింది. ఇప్పుడు కూడా ట్రిపుల్ తలాక్ మాదిరే యూనిఫాం సివిల్ కోడ్ అమలు చేస్తే, ముందు ముస్లింలలో ఉన్న బహుభార్యత్వం రద్దు కానుంది. ఇది ముస్లిం సామాజికవర్గంలో చాలా పెద్ద మార్పులకు నాంది అవుతుందికానీ ఓటు బ్యాంక్ రాజకీయాలకు అతీతంగా.. కాంగ్రెస్ ప్రభుత్వం లాగా బీజేపీ దీనిని అమలు చేయగలదా? అంటూ ఓ వర్గం వాదిస్తోంది. ఈ అంశం ఇప్పుడు మతం రంగు పులుముకున్న జాతీయ అంశంగా మారింది. ఇప్పటికే మత పార్టీగా పేరు తెచ్చుకున్న బీజేపీకి ఇది సాధ్యమా..? అనేది ప్రశ్నగానే ఉంది. ఒక వేళ నిజంగానే యూనిఫాం సివిల్ కోడ్ అమలు చేయగలిగితే.. ఆ వర్గం ఓట్లను బీజేపీ ఎప్పటికీ తిరిగి పొందలేదనడంలో.. కావాలనే ముస్లిం ఓట్లను టార్గెట్ చేసినట్టే అవుతుందనడంలో సందేహం లేదు. ఈ ప్రశ్నలకు బీజేపీ అతి త్వరలోనే సమాధానం చెప్పనుంది.

# ప్లాట్ల పేరిట అక్రమ లేఔట్లు

మహబూబ్ నగర్, జూన్ 30, :గజాల్లో వసూళ్లు.. గుంటల్లో రిజిస్ట్రేషన్లు. ఫామ్ ప్లాట్ల పేరిట వందల ఎకరాల్లో లే అవుట్లు చేసి అమ్మేస్తున్నారు. ఒక్క సారి పెట్టుబడి పెడితే ప్రతి ఏటా ఆదాయం సమకూరుతుందంటూ దగా చేస్తున్నారు. 12 ఏండ్ల తామే చెట్లు పెంచి ఆదాయం మాత్రం మీకిచ్చేస్తామంటూ ఒప్పందాలు రాసుకుంటున్నారు. ఐతే తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా భూముల ధరలు పెరిగాయి. ఈ క్రమంలో వందల ఎకరాలు ఈ కంపెనీలకు ఎలా వస్తున్నాయో అర్థం కావడం లేదు. పట్టా భూమిగా ఉన్న సర్వే నంబర్లతో అమ్మేస్తున్నారు. పొషిషన్ మాత్రం అసైన్డ్/ప్రభుత్వ భూముల్లో చూపిస్తున్నారు. వందల ఎకరాల్లో ప్రాజెక్టులంటూ జనాన్ని మభ్యపెడుతున్నారు. ఒకే చోట అంతేసి ల్యాండ్ దొరకడం అత్యంత క్లిష్టమైన ప్రక్రియ. ఒక ఊరిలో ఒకే చోట వందల ఎకరాల భూమిని రైతులు అమ్ముకోవడం అసాధ్యం. పైగా ఆ భూములన్నీ ఒకే క్లాసిఫికేషన్ పట్టాగా ఉండడం కూడా సందేహమేఇదే క్రమంలో ఓ రియల్ ఎస్టేట్ బడా కంపెనీ 270 ఎకరాల భారీ లే అవుట్ అంటూ ప్రచారం చేస్తున్నది. లే అవుట్ వేసింది. రోడ్లు చూపించింది. సకల సౌకర్యాలు కల్పిస్తామని బ్రోచర్లలో పేర్కొన్నది. రెవెన్యూ రికార్డులు, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ డేటాను వెరిఫై చేయగా ఈ విషయం వెలుగులోకి వచ్చింది. పట్టా భూములను రిజిస్ట్రేషన్ లో చూపించి వివాదాస్పద భూముల్లో పొషిషన్ చూపిస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ లో విల్డ్ ఉడ్స్ విత్ ఇన్ఫినిటీ పాజిబిలిటీస్ పేరిట గోల్డ్ స్క్వేర్ ఎవెన్యూస్ ప్రైవేటు లిమిటెడ్ అనే



కంపెనీ ఏకంగా 270 ఎకరాల లే అవుట్ వేశారు. అందులో మహాగని, అంజీర్, మునగ వంటి ప్లాంటేషన్ చేసి ఇస్తామంటూ మార్కెటింగ్ చేస్తున్నారు. అర్బన్ ఫామ్ ల్యాండ్, అగ్రో ఫారెస్ట్రీ అంటూ కొత్త పేరును తెర మీదికి తీసుకొచ్చారు. ఈ లే అవుట్ లో ప్రభుత్వ భూమి, కోర్టు కేసుల్లో ఉన్న భూమి ఉన్నట్లు రెవెన్యూ, రిజిస్ట్రేషన్ రికార్డులు స్పష్టం చేస్తున్నాయి. గోల్డ్ స్క్వేర్ ఎవెన్యూస్ ప్రైవేటు లిమిటెడ్ అనే కంపెనీకి సంబంధించిన మాత్రం గోల్డ్ స్క్వేర్ ఎల్లప్పుడూ కస్టమర్ల అవసరాలను తీరుస్తుందని, ఎప్పుడూ బెస్ట్ ఇచ్చేందుకు ప్రయత్నిస్తామన్నారు. అలాగే క్లియర్ టైటిల్, అప్రూవ్డ్ వెంచర్స్ మాత్రమే ఉంటాయన్నారు. డీటీసీపీ, హెచ్ఎండీఏ, టీఎస్ రెరా అప్రూవ్ చేసి లే అవుట్లలోనే ప్లాట్లను అమ్ముతామంటూ పేరిట పేర్కొన్నారు. అలాగే గంధపు చెట్లు, ఆర్గానిక్ వెజిటెబుల్ ఫామింగ్ తో ఫామ్ ల్యాండ్స్ అమ్ముతామన్నారు. మీ పెట్టుబడి మా బాధ్యత అంటూ నినాదం అందుకున్నారు. కానీ 270 ఎకరాల్లో వేసిన లే అవుట్ భూములపై అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. 605 గజాలకు రూ.5 లక్షలు అంటూ రేట్లు పెట్టి మార్కెటింగ్ చేస్తున్నారు. కానీ అక్కడ అంత ధర పెట్టడంపై అనుమానాలు కలుగుతున్నాయి. గోల్డ్ స్క్వేర్ ఎవెన్యూస్ ప్రైవేటు లిమిటెడ్ అనే కంపెనీ సంగారెడ్డి జిల్లా కంగ్టి మండలం నాగూర్ లో సర్వే నం.48, 49, 52, 53, 54, భీమ్రాలో సర్వే నం.107, 108 లో ఈ లే అవుట్ వేశారు. లే అవుట్ రెండు గ్రామాల పరిధిలో విస్తరించింది. కాగితాల మీద పెద్ద పెద్ద రోడ్లు చూపించారు. ఐతే నాగూర్(కె) సర్వే నం.54 ప్రభుత్వ భూమిగా రెవెన్యూ, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ రికార్డుల్లో నమోదైంది. 54లోని 33.02 ఎకరాలు ప్రభుత్వ భూమిగా లేఖ నం.బి/752/2006 ప్రకారం పేర్కొన్నారు. రెవెన్యూ రికార్డుల్లో అసైన్డ్/లావునీ పట్టాలుగా ఉన్నాయి. అలాగే భీమ్రాలో సర్వే నం.107లోని 11.43 ఎకరాలు ప్రభుత్వ భూమిగా ఉన్నది. లేఖ నం. బి/24/ఎమ్మార్వో/నీ నీ ప్రకారంగా నమోదు చేశారు. అలాగే సర్వే నం.108లోని 10.18 ఎకరాలపై కోర్టు స్టే ఉన్నది. ఓఎస్ నం.04/2020 ప్రకారమని ఐజీఆర్ఎస్ వెబ్ సైట్ లో ఉన్నది. ఇదిలా ఉండగా ఈ భూముల్లో లే అవుట్ చేసినా రెవెన్యూ అధికారులు పట్టించుకోవడం లేదు. కంపెనీకి సహకరిస్తూ రిజిస్ట్రేషన్లు యథేచ్ఛగా కొనసాగిస్తున్నారు. ప్రభుత్వ భూములను పట్టా భూములుగా చిత్రీకరించి సేల్ డీడ్స్ చేస్తుండడాన్ని గుర్తించినా ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. గతంలో తహశీల్దార్ ఇచ్చిన సర్క్యూలర్ ప్రకారమే స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ వెబ్ సైట్ లో నిషేధిత ఆస్తుల జాబితాలో నమోదు చేశారు. అలాగే కొన్ని భూములపై కోర్టు కేసులు ఉన్నట్లుగా స్పష్టంగా కనిపిస్తున్నది. ఐతేనేం? కంపెనీ లే అవుట్ చేసేసింది.. తాము రిజిస్ట్రేషన్లు చేస్తున్నామన్నట్లుగా అధికారులు వ్యవహరిస్తున్నారు. సంగారెడ్డి జిల్లా కంగ్టి మండలం భీమ్రా సర్వే నం.108/ఆ లోని 5 గుంటల భూమిని జూన్ 14న జగద్గిరిగుట్ట ఆల్విన్ కాలనీకి చెందిన ఒకామెకు గోల్డ్ స్క్వేర్ ఎవెన్యూస్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ అమ్మింది. దాని ప్రకారం 5 గుంటలకు గాను రూ.50 వేల విలువ మాత్రమే కట్టారు. దానికే స్టాంప్ డ్యూటీ చెల్లించారు. మార్కెటింగ్ మాత్రం రూ.5 లక్షలుగా ప్రచారం చేస్తున్నారు. కస్టమర్ల దగ్గర కూడా అంతే వసూలు చేస్తున్నారు. కానీ రిజిస్ట్రేషన్ విలువకొచ్చే సరికి 10 శాతానికి పరిమితం చేస్తున్నారు. మిగతా 90 శాతం లెక్కల్లోకి రావడం లేదు. ఎస్ ఆర్ నగర్ కి చెందిన మరొకరికి రెండున్నర గుంటలు అమ్మారు. అందులోనూ రిజిస్ట్రేషన్ విలువ రూ.25 వేలకు పరిమితం చేశారు. కంపెనీ తరపున యు.ఉదయ్ సాయి కృష్ణ వ్యవహరిస్తున్నట్లు సేల్ డీడ్స్ ని బట్టి తెలుస్తున్నది. గోల్డ్ స్క్వేర్ ఎవెన్యూస్ ప్రైవేటు లిమిటెడ్ అనే కంపెనీ తో రూపొందించిన ప్రాజెక్టు రిజిస్ట్రేషన్ల ద్వారా ప్రభుత్వ ఆదాయానికి భారీ గండిపడుతుంది. కస్టమర్లకు చెప్పిన రేట్లకు రిజిస్ట్రేషన్లకు మధ్య చాలా వ్యత్యాసం ఉంటుంది. 12 సంవత్సరాల పాటు ఉచితంగా నిర్వహిస్తామని, మూడో ఏడాది నుంచి ఆదాయం సమకూరుతుందంటూ అందమైన బ్రోచర్లు కొట్టి ప్రచారం సాగిస్తున్నారు. రిజిస్ట్రేషన్ ఉచితం అంటూ కస్టమర్లను ఆకట్టుకునే ప్రయత్నం చేస్తున్నారు. హార్స్ రైడింగ్, ట్రెక్కింగ్, జీప్ రైడ్, గోశాల, మడ్ బాత్, గేమ్స్ వంటి అనేక సదుపాయాలు కల్పిస్తామంటున్నారు. మహాగని, అంజీర్, అన్నట్టో సీడ్స్, మునగ వంటివి నాటడం ద్వారా ప్రతి ఏటా రూ.35 వేలకు పైగా ఆదాయం లభిస్తుందని ప్రచారం చేస్తున్నారు. మహాగని ద్వారా రోగ నిరోధక శక్తి పెరుగుతుందని, హైపర్ టెన్షన్ ని తగ్గిస్తుంది. అన్నట్టో సీడ్స్ వల్ల యాంటీ ఆక్సిడెంట్ ప్రాపర్టీస్ ఉంటాయని, కళ్ల చూపును మెరుగుపరుస్తాయి. మునగ వల్ల న్యూట్రిషన్స్, విటమిన్స్, మినరల్స్ పొందొచ్చు. అంజీర్ వల్ల న్యూట్రియెంట్స్, మెగ్నీషియం, విటమిన్ సి, ఇ వంటివి లభిస్తాయంటూ అందమైన బ్రోచర్లతో కస్టమర్లను ఆకట్టుకునే ప్రయత్నం చేస్తున్నారు. కంపెనీ చూపించే సర్వే నంబర్లు, క్షేత్ర స్థాయిలో భూమి, రెవెన్యూ రికార్డులు, పీవోబీ జాబితా, కోర్టు కేసులన్నీ పరిశీలించిన తర్వాతే ప్లాట్లు కొనుగోలు చేయాలని రియల్ ఎస్టేట్ నిపుణులు సూచిస్తున్నారు.

## పాఠశాలను పరిశీలించిన మండల విద్యాశాఖ అధికా రి బాలాజీ నాయక్



కంచికచర్ల జూన్ 30 ప్రజాపాలన ప్రతినిధి.మండల ప రిధిలోని పలు పాఠశాలలను మండల విద్యాశాఖ అ ధికారి బాలాజీ శుక్రవారం పరిశీలించారు. ప్రధమంగా ఇంద్ర కాలనీలోని మండల ప్రైమరీ పాఠశాలను సంద ర్శించి పిల్లల హాజరు వివరాలు తెలుసుకున్నారు. త దుపరి డివిఆర్ కాలనీ నందు అప్పర్ ప్రైమరీ పాఠ శాలను సందర్శించి పాఠశాల యొక్క స్థితిగతులు తె లుసుకున్నారు. అక్కడనుండి గొట్టుముక్కల ఎస్సీ కాలనీ నందు పాఠశాలకు చేరుకుని విద్యార్థుల హాజ రు పై ఆరా తీశారు. విద్యార్థుల హాజరు మెరుగుపడా లని ప్రతి విద్యార్థి పాఠశాలకు వచ్చేలా చూడాలని ఆ యన తెలిపారు. జగనన్న విద్యా కానుక కిట్లు పరిశీ లించి ప్రతి పిల్లవాడికి కిట్లు అందేలా చూడాలని ఆ యన అన్నారు. నాడు నేడు పనులు త్వరితగతిన పూర్తి చేయాలని కాంట్రాక్టర్లకు సూచించారు. మధ్యా హ్న భోజనాన్ని పరిశీలించి హాజరు రిజిస్టర్ తప్పనిస రిగా ఉండాలని మెనూ తప్పనిసరిగా పాటించాలని కోరారు.

## గంజాయి సేవించడం వలన కలిగే దుష్పరిణామాలు గురించి, ట్రాఫిక్ రూల్స్ గురించి అవగాహన సదస్సు నిర్వహించిన బందరు డి ఏస్ పి వై.మాధవ రెడ్డి



మచిలీపట్నం జూన్ 30: ప్రజాపాలన కృష్ణ జిల్లా ఎస్ పి పి. జాషువా ఆదేశాల మేరకు బందరు డిఎస్పి మాధవ రెడ్డి శుక్రవారం ట్రాఫిక్ సిగ్నల్స్ గురించి, గంజాయి సేవించడం వలన కలిగే దుష్పరిణామాలు గురించి మచిలీపట్నం ఆర్ కె జూనియర్ కాలేజ్, ఎస్ ఎస్ ఆర్ డిగ్రీ కాలేజ్ లో విద్యార్థులను ఉద్దేశించి "మాదక ద్రవ్యాల వాడకం వద్దు ఉ జ్వల భవిష్యత్తు ముద్దు" అంటూ విద్యార్థులకు గంజాయి సేవించదమ వలన కలిగే పరిణామాలపై అవగాహన సదస్సు నిర్వహించడమైనది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి డిఎస్పీ మాట్లాడుతూ యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు. విద్యార్థుల తల్లితండ్రులు అందరూ కలిసి ఈ మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా పోరాటం చేయాలన్నారు. విద్యార్థులు, యువత మాదకద్రవ్యాల జోలికి పోయి ఎన్నోకలలతో కళాశాలలో అడుగుపెట్టిన మీ భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని, తల్లిదండ్రులు మీ పై పెట్టుకున్న ఆశలను కూల్చివేయొద్దని అన్నారు. వాహనదార్లు ట్రాఫిక్ రూల్స్ పాటిస్తూ, హెల్మెట్ ధరించి వాగనలను నడపలని సూచనలు చేసినారు. ఈ అవగాహన కార్యక్రమంలో డిఎస్పీ తోపాటు చిలకలపూడి సి.ఐ రాజశేకర్ , ఆర్.పేట. సి.ఐ రవికుమార్ మరియు కాలేజ్ సిబ్బంది పాల్గొన్నారు.

## పెదపట్నం గ్రామ పంచాయతీలోని ఎంపీపీ స్కూల్ లో విద్యార్థులకు నోట్స్ పుస్తకాలు పెన్నులు పంపిణీ





మచిలీపట్నం రూరల్ జూన్ 30: ప్రజా పాలన మాజీ మంత్రి పేర్ని నాని సూచనలతో శుక్రవారం ఎంపీపీ పెద పట్నం దళిత వాడ స్కూల్ నందు చదువుచున్న విద్యార్థులకు సర్పంచ్ అనూష రాజు ఆలోచనతో ప్రభుత్వం జగనన్న విద్యా కానుక ద్వారా పాఠ్య పుస్తకాలు ఉచితంగా పంపిణీ చేయడం జరిగింది .సర్పంచ్ అనూష రాజు , ఏ విద్యార్థి నోట్ పుస్తకాలు పెన్నులు పలకలు పెన్నులు కొనుకుంటానికి పిల్లల పై ఆర్థిక భారం లేకుండా చేయాలనే ఉద్దేశంతో వాటిని ఉచితముగా ఇవ్వాలని ఆలోచనతో ఈ రోజు పెన్నులు నోట్ పుస్తకాలు పలకలు ఉచితంగా స్కూల్ టీచర్ల అధ్వర్యంలో పంపిణీ చేయడం జరిగింది .నోట్ పుస్తకాలు ఇవ్వటానికి ఆర్థిక సహాయం అందించిన గ్రామ సర్పంచ్ అనూష కి పీతల నాని కి అడ్డాల సత్యనారయణకు యర్రా శివాజీ కి ధన్యవాదములు తెలియ చేసుకుంటున్నాను.ఈ కార్యక్రమంలో స్కూల్ ఛైర్మన్ పీతల తంబి , గ్రామ సచివాలయం సెక్రటరీ రఘువమ్మ , పిల్లల తల్లి తండ్రులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## టీడీపీ బస్సు యాత్రతో గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి

# అధికార పీఠం కదులుతుంది

**టీడీపీ చేసిన అభివృద్ధి సెల్ఫీ రూపంలో చూపిస్తేనే గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి వెన్నులో ఓటమి భయం పుడుతుంది**

**ఎడ్యుకేషనల్ హబ్ గా ఉన్న నరసరావుపేటను గోపిరెడ్డి మాదకద్రవ్యాల పబ్ గా మార్చేశారు**

**గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి నాలుగేళ్ల పాలనలో వేల కోట్ల అక్రమ మైనింగ్ చేశారు**

**టిట్కో గృహాలు లబ్ధిదారుల కాకుండా వైసీపీ గుండాలకు కట్టబెట్టడానికి కుట్ర పన్నారు**



పల్నాడు జిల్లా నరసరావుపేట జూన్ 30 ( ప్రజా పాలన ప్రతినిధి) :నరసరావుపేట నియోజకవర్గంలో టీడీపీ బస్సు యాత్ర,టీడీపీ హయాంలో చేసిన అభివృద్ధి సెల్ఫీలతో స్థానిక వైసీపీ ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి అధికార పీఠం కదిలి శ్రీనివాస్ రెడ్డి వెన్నులో ఓటమి భయం పుట్టిందని విమర్శించారు.నరసరావుపేట తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన విలేఖరుల సమావేశంలో నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్-ఛార్జ్ డా.చదలవాడ అరవింద బాబు స్థానిక వైసీపీ ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి పై ధ్వజమెత్తారు.ఈ సందర్భంగా డా.చదలవాడ మాట్లాడుతూ...... బస్సు యాత్రకు ప్రజల నుంచి విశేష స్పందన వస్తుందని టీడీపీ నాయకులు,కార్యకర్తలతో పాటు,వైసీపీ ప్రభుత్వంలో దగా పడిన సామాన్య ప్రజలు కూడా శ్రీనివాస్ రెడ్డి అవినీతి పాలను వ్యతిరేకంగా బస్సు యాత్రకు సంఘీభావం తెలుపుతుండడంతో ఎమ్మెల్యే గోపిరెడ్డి అధికార పీఠం కదిలి వెన్నులో ఓటమి భయం పుట్టిందన్నారు.టీడీపీ హయాంలో చేసిన అభివృద్ధి భవనాల వద్ద సెల్ఫీ ఫోటోలు పెడితేనే గోపిరెడ్డి ఓటమియంతో గజగజ వణుకుతున్నారని టీడీపీ హయాంలో చేసిన అభివృద్ధి మొత్తం ప్రజలకు వివరిస్తే గోపిరెడ్డి నియోజకవర్గం వదిలి పారిపోతారని డా.చదలవాడ అరవింద బాబు ఎద్దేవా చేశారు.జేఎన్టీయూ కళాశాల అభివృద్ధికి వైసీపీ ప్రభుత్వానికి ఎటువంటి సంబంధం లేదని కళాశాలకు స్థలం కేటాయించింది కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో 35 కోట్ల రూపాయలతో కళాశాల భవనాలు నిర్మించింది కోడెల శివ ప్రసాద్ రావు హయాంలోనని గుర్తు చేశారు.వైసీపీ నాలుగేళ్ల పాలనలో జేఎన్టీయూ కళాశాల అభివృద్ధికి ఒక రూపాయి కూడా కేటాయించకుండా జేఎన్టీయూ అభివృద్ధి గురించి శ్రీనివాసరెడ్డి మాట్లాడటం సిగ్గుచేటన్నారు.వైసీపీ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి జేఎన్టీయూ కళాశాలకు చీకటి యుగం ప్రారంభమైందని తరగతి గదుల మధ్యలో నీళ్లు చేరి చెరువులను తలపిస్తున్నాయని కళాశాల బాగుకు శ్రీనివాస్ రెడ్డి ఏం చేశారో చెప్పాలని డా.చదలవాడ నిలదీశారు.టీడీపీ బస్సు యాత్రతో శ్రీనివాస్ రెడ్డి జేఎన్టీయూ కళాశాల విద్యార్థులకు చేసిన ద్రోహం ప్రపంచానికి తెలిసిందన్నారు.టీడీపీ బస్సు యాత్రతో శ్రీనివాసరెడ్డి అవినీతి,అక్రమాలు ఒక్కొక్కటి వెలుగు చూస్తున్నాయని బస్సు యాత్ర శ్రీనివాసరెడ్డి అధికారానికి అంతిమయాత్రగా మారుతుందని జోస్యం చెప్పారు.ఎడ్యుకేషనల్ హబ్ గా ఉత్తమ పౌరులను రాష్ట్రానికి అందించిన నరసరావుపేట ను గంజాయి,గుట్కా,వంటి మాదకద్రవ్యాలను తీసుకొచ్చి నరసరావుపేటను మాదకద్రవ్యాల పబ్ గా మార్చారని ఇటీవల గుంటూరులో రోడ్డులో చిక్కిన 8 కేజీల గంజాయి అందుకు నిదర్శనమన్నారు.గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి నాలుగేళ్ల పాలనలో వేల కోట్ల అక్రమ మైనింగ్ చేశారని కోటప్పకొండ, గురవాయిపాలెం, ములకలూరులో గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి అక్రమ మైనింగ్ అడ్డాలని పేర్కొన్నారు.అక్రమ మైనింగ్ పై జిల్లా కలెక్టర్,ఎస్ పి కి, మైనింగ్ అధికారులకు ఫిర్యాదు చేసిన వారు ఏమి చేయలేని నిస్సహాయ స్థితిలో ఉన్నారని డా.చదలవాడ ఆవేదన చెందారు.టీడీపీ హయాంలో నిర్మించిన టిట్కో గృహాలు అసలైన లబ్ధిదారుల కాకుండా 400 మంది వైసీపీ గుండాలకు కేటాయించారని దీని పై లబ్ధిదారులతో కలిసి కోర్టుకు వెళ్లి న్యాయ పోరాటం చేసి గెలిచామన్నారు.2018-19 అర్హుల జాబితాను అసలైన జాబితాగా గుర్తిస్తూ కోర్టు మున్సిపాలిటీ అధికారులకు పాత లబ్ధిదారులకు గృహాలు కేటాయించమని ఆదేశాలు జారీ చేసిందన్నారు.మున్సిపల్ కమిషనర్ను బలవంతపు సెలవులు పెట్టించి మున్సిపాలిటీ అధికారుల ను బెదిరించి టిట్కో గృహాలు అసలైన లబ్ధిదారులకు అందకుండా చేశారని డా.చదలవాడ అరవింద బాబు మండిపడ్డారు.గవర్నమెంట్ ఆసుపత్రిలో ఆసుపత్రి ఛైర్మన్,గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి 70 లక్షల అక్రమ బిల్లులు మార్చారని విజిలెన్స్ అధికారులు గుర్తించిన మాట వాస్తవం కాదని గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి ప్రశ్నించారు.ఫారెస్ట్ డిపార్ట్మెంట్ నుంచి ఉచితంగా మొక్కలు తీసుకుని డివైడర్లు పై నాటి మొక్కల బిల్లుల చెల్లింపు పేరుతో గోపిరెడ్డి ప్రతి ఏటా 70 లక్షలు దోచుకుంటున్నారని అక్రమ బిల్లులు పెట్టడానికి కమిషనర్ ఒప్పుకోకపోతే బలవంతపు సెలవుల పై పంపి మున్సిపాలిటీ నిధులను నిలువు దోపిడీ చేసిన దోపిడి రెడ్డి శ్రీనివాసరెడ్డిని అన్నారు.గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి గంజాయి,గుట్కా,మట్కా, ఇసుక,మట్టి,అక్రమ రేషన్ బియ్యంతో నరసరావుపేట అవినీతి చక్రవర్తిగా తయారయ్యాడని డా.చదలవాడ అరవింద బాబు ఆరోపించారు.నరసరావుపేటలో చేసిన అవినీతి,అక్రమాలు బయటకు రాకుండా బిల్లుల పేరుతో నరసరావుపేట మున్సిపాలిటీ ఖజానాను దోచుకోవడానికి నరసరావుపేట నయీం లాగా ప్రభుత్వ అధికారులను బెదిరించి ప్రతిపక్ష నాయకులు వెన్నా బాలకోటిరెడ్డి,ఇబ్రహీంలను హత్య చేయించిన కిరాతకపురెడ్డి గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డియని విమర్శలు గుప్పించారు.గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి దృష్టిలో అభివృద్ధి అంటే దోచుకోవడం దాచుకోవడం,టీడీపీ ప్రభుత్వంలో కట్టిన భవనాల నేమ్ బోర్డులో పగలగొట్టమా? కోడేలా స్టేడియం నేమ్ బోర్డ్,టౌన్ హాల్ నేమ్ బోర్డ్,షాది ఖానా,పేదవారి ఆకలి తీర్చే అన్న క్యాంటీన్లను ధ్వంసం చేసిన విధ్వంసపురెడ్డి గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డియని నిప్పులు చెరిగారు.గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ఎమ్మెల్యే అయ్యాక 126 మైళ్ళు విస్తరించి ఉన్న నాగార్జున సాగర్ కుడి కాలువ పూర్తిగా పూడిపోయి కల్వర్టులు పాడైపోయి నీళ్లు పారే పరిస్థితి లేక రైతుల భూములు బీడు వారి పోయాయని శ్రీనివాస్ రెడ్డి ఎమ్మెల్యేయ్యాక నరసరావుపేటను అన్ని విధాలుగా నాశనం చేశారని డా.చదలవాడ అరవింద బాబు ఆవేదన వ్యక్తం చేశారు.భవిష్యత్తు గ్యారెంటీ పేరుతో టీడీపీ చేసే బస్సు యాత్రలను ప్రజలు స్వాగతిస్తున్నారని నరసరావుపేట నయా నయీం గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డిని ఓడించి తిన్న ప్రతి ఒక్క రూపాయిని కక్కించే అరవింద బాబును ఎమ్మెల్యేగా చేసుకోవడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని డా.చదలవాడ తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి కొట్ట కిరణ్,నియోజకవర్గ వైనార్టీ అధ్యక్షుడు షేక్ మాబు,తెలుగు యువత అధికార ప్రతినిధి మొహమ్మద్ రఫీ తదితరులు పాల్గొన్నారు.

## ఆన్ లైన్ అవగాహనా తరగతుల్లో" ఈ శనివారంప్రసంగాలు

**"జర్నలిజం - సమాజం" అంశం పై ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ పూర్వ డి.జి.పి అరవిందరావు ఐ.పి.ఎస్. (రిటైర్డ్)**

**"గ్లోబల్ వార్మింగ్" అంశం పై విక్రమ సింహపురి యూనివర్సిటీ నెల్లూరు అసిస్టెంట్ ప్రొఫెసర్ సి. కిరణ్మయి**

విజయవాడ, ప్రజా పాలన ప్రతినిధి జూన్. 30:"డిప్లొమా ఇన్ జర్నలిజం" కోర్సు విద్యార్థులతో పాటు, రాష్ట్రం లోని వర్కింగ్ జర్నలిస్టులకు సి.ఆర్. మీడియా అకాడమీ ఆధ్వర్యం లో ప్రతి శనివారం నిర్వహిస్తోన్న "ఆన్ లైన్ అవగాహనా తరగతుల్లో" భాగంగా ఈ శనివారం (01-07-23) న "జర్నలిజం - సమాజం" అనే అంశం పై ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ పూర్వ డి.జి.పి కె. అరవిందరావు ఐ.పి.ఎస్. (రిటైర్డ్) శనివారం ఉదయం 9నుంచి 10 గంటల వరకు ప్రత్యేక ప్రసంగం చేస్తారని ఆ సంస్థ ఛైర్మన్ కొమ్మినేని శ్రీనివాస రావు ఒక ప్రకటనలో తెలిపారు. ఇండియన్ పోలీస్ సర్వీసు అధికారిగా వివిధ హోదాల్లో పనిచేసివిశ్రాంత జీవితం గడుపుతున్న అరవింద రావు ప్రవృత్తి రీత్యా రచయిత అని, సమాజానికి ఉపయోగ పడే పలు రచనలు ఆయన చేశారని కొమ్మినేని శ్రీనివాస రావు పేర్కొన్నారు. 'అనంతపురం' పట్టణానికి చెందిన అరవింద రావు విజయవాడ పోలీస్ కమీషనర్ గా పనిచేశారని ఆ ప్రకటనలో ఛైర్మన్ పేర్కొన్నారు. "గ్లోబల్ వార్మింగ్" అంశం పై విక్రమ సింహపురి యూనివర్సిటీ నెల్లూరు అసిస్టెంటు ప్రొఫెసర్ సి. కిరణ్మయి అదే రోజు(01-07-23) ఉదయం 8నుంచి 9గంటల వరకు " ప్రత్యేక ప్రసంగం ఇస్తారని, జర్నలిజం" కోర్సు విద్యార్థులు, వర్కింగ్ జర్నలిస్టులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమానికి ఛైర్మన్ గా తాము అధ్యక్షత వహిస్తామని, కోర్సు కోఆర్డినేటర్ డాక్టర్ ఎల్.వి.కె. రెడ్డి పరిచయ కర్తగా, మీడియా అకాడమీ కంటెంట్ ఎడిటర్ కలమండ శరత్ బాబు సమన్వయ కర్తగా వ్యవహరిస్తారని ఛైర్మన్ ఆ ప్రకటనలో తెలిపారు.జూమ్ ఆన్ లైన్ అవగాహన తరగతుల్లో పాల్గొనే ఆసక్తి గల జర్నలిస్టులు జూమ్ యాప్ ఓపెన్ చేసిన తరువాత ఈ క్రింది వివరాలను ఎంటర్ చేసి పాల్గొనవచ్చు. Zoom Meeting ID: 815 9892 6979, Passcode: 12345

## వైభవంగా జగన్నాథ రథయాత్ర.....!



మచిలీపట్నం కల్చరల్ జూన్ 30: ప్రజాపాలన :ఇస్కాన్ ఆధ్వర్యంలో జగన్నాథ రథయాత్ర వైభవంగా జరిగింది. పూలతో, అంగరంగ వైభవంగా, అందంగా, అలంకరించిన రథంపై ఇస్కాన్ వారి పర్యవేక్షణలో రథయాత్ర శుక్రవారం పురవీధుల్లో సాగింది.నిజాంపేట బొబ్బిలి వేణుగోపాలస్వామి గుడి నుండి బయలుదేరి ఈడేపల్లి శక్తి గుడి సెంటర్ మీదుగా రేవతి సెంటర్, కోనేరు సెంటర్ అక్కడనుండి చలరాస్తా సెంటర్ మీదుగా తిరిగి వేణుగోపాలస్వామి గుడి నుంచి నిజాంపేట బొబ్బిలి వేణుగోపాలస్వామి గుడి వరకు ఈ యాత్ర జయ జయ జయ ధ్వానాల మద్య కోలాహలంగా సాగింది. ఈ యాత్రలో ఇస్కాన్ భక్తులు హరే రామ, హరే కృష్ణ భజనలతోనూ,సన్నాయి మేళాలు, బ్యాండ్ మేళాలతో పాటు కోలాట ప్రదర్శనతో భక్తి పారవశ్యంతో నిర్వహించారు.పురవీధుల్లోని భక్తులు ఈ యాత్రలో పాల్గొని కృష్ణుడికి జై శ్రీ కృష్ణ అంటూ నీరాజనాలు పలికారు.ఈ ఊరేగింపు కార్యక్రమంలో మాజి మున్సిపల్ ఛైర్మన్ మోటమర్రి వెంకట బాబా ప్రసాద్,మోటమర్రి నారాయణ, పల్లపాటి సుబ్రమణ్యం హెచ్ జి రామ్ మురారి దాస్, హెచ్ జీ . దయానిధి ప్రభూజి, రామ్ లక్ష్మణ్ ప్రభూజి, గురునాథ్ కృష్ణదాస్, దయాసింద్, హరిదాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపా చట్టం రద్దు చేయాలని కోరుతూ పొన్నూరులో నిరసన



పొన్నూరు జూన్30( ప్రజా పాలన ప్రతినిధి) తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని మేధావులు, ప్రజాస్వామిక వాదులు, ప్రజాసంఘాలు, రచయితలు, కవులు కళాకారులు, మహిళా సంఘాలు, హక్కుల సంఘాలు, విద్యార్థి సంఘాల నాయకులపై ఆయా ప్రభుత్వాల ఆదేశాలతో పోలీసులు నమోదు చేసిన అక్రమ కేసులు రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ శు క్రవారం ఉపారద్దు పోరాట కమిటీ ఆధ్వర్యంలో గుంటూరు జిల్లా పొన్నూరు పట్టణంలోని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం ఎదుట నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా చిలుకా చంద్రశేఖర్ కన్వీనర్ (ఉపా రద్దు పోరాట కమిటీ) మాట్లాడుతూ 2024లో జరగబోయే ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా కేంద్రం లో మోడీ, తెలంగాణ లో కెసిఆర్, ఆంధ్రప్రదేశ్ లో జగన్ ప్రభుత్వాలు, ప్రజలు సమస్య లపై మాట్లాడుతున్న వారిపై "ఉపా'' చట్టాన్ని ప్రయోగిస్తూ అణిచివేత చర్యలకు పాల్పడుతున్నయన్నారు.తెలంగాణ లో తాడ్వాయి, ఆంధ్ర లో మంప, పెదబయలు స్టేషన్ ల పరిధిలో ఉపా కేసులు నమోదు చేయడం దుర్మార్గమైన చర్య అన్నారు.రెండు రాష్ట్ర ప్రభుత్వాలు ఉద్యమకారులపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలని డిమాండ్ చేస్తూ వచ్చేనెల 15న విజయవాడ ధర్నా చౌక్ లో మహా ధర్నా ను నిర్వహించనున్నామన్నారు.ఈ ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో డాక్టర్ టి రాజారావు, వంకాయలపాటి ప్రభాకర్ (పౌరహక్కుల సంఘం) బి కొండారెడ్డి రాష్ట్ర కార్యదర్శి (ప్రగతిశీల కార్మిక సమాఖ్య) కె కృష్ణ రాష్ట్ర కార్యదర్శి,తోడేటి శ్రీనివాస్ (కులనిర్మూలనా పోరాట సమితి) తమలపాకుల సుబ్బారావు (దేశ భక్త ప్రజా తంత్ర ఉ ద్యమం) బలగాని వెంకటేశ్వర్లు (గుడిసె వాసుల సంఘం) పొందుగల మస్తాన్ రావు, సామ్రాజ్యం,కుమారి, నైనా,మోషే తదితరులు పాల్గొన్నారు.

## జూలై 4 న అల్లూరి సీతారామ రాజు జయంతి ఉత్సవాల ముగింపు వేడుకలు



హైదరాబాద్ (ప్రజాపాలన ప్రతినిధి): బ్రిటీష్ వారి అకృత్యాలపై పోరాడిన తెలుగు తేజం అల్లూరి సీతారామ రాజు 125 వ జయంతి ఉత్సవాల ముగింపు వేడుకలు క్షత్రియ సేవా సమితి ఆధ్వర్యంలో జూలై 4 న గచ్చి బౌలి ఇండోర్ స్టేడియంలో నిర్వహించనున్నట్లు సమితి అధ్యక్షుడు పేరిచర్ల నాగరాజు తెలిపారు. సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత సంవత్సరం ప్రారంభోత్సవాలను, అల్లూరి కాంస్య విగ్రహాన్ని ప్రధాని మోదీ చేతుల మీదుగా ఆవిష్కరించారని, ముగింపు ఉత్సవాలకు ముఖ్య అతిధిగా భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్మ్, తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి హాజరావుతారని ఆయన తెలిపారు. తెలుగు వారి ధైర్యం, తెలుగుజాతి కీర్తి నలువైపులా ప్రసరింప జేసిన మహానుభావుడు అల్లూరి జయంతి ఉత్సవాల ముగింపు సభకు రెండు తెలుగు రాష్ట్రాల నుండి ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆయన తో పాటు సమితి ఉపాధ్యక్షుడు వెంకటేశ్వర్ రాజు, కోశాధికారి పి వి రాజు, ఈ సి సభ్యులు పి ఎస్ ఎన్ రాజు, సుబ్రహ్మణ్య రాజు తదితరులు పాల్గొన్నారు.

## పీపుల్స్ మార్చ్ పాదయాత్రకు సంఘీభావం తెలిపిన ఆళ్ళపాడు గ్రామ కాంగ్రెస్ కమిటీ



బోనకల్ జూన్ 29 ప్రజాపాలన ప్రతినిధి:మధిర శాసనసభ్యులు మల్లు భట్టి విక్రమార్క ప్రజా సమస్యలపై చేపట్టిన పీపుల్స్ మార్చ్ పాదయాత్ర ఎండ వాన అనే తేడా లేకుండా ప్రజా సమస్యల కొరకు మొదలైన పాదయాత్ర ఆదిలాబాద్ జిల్లా పిప్పిరి గ్రామం నుండి పేద బడుగు బలహీన వర్గాలు పడుతున్నటువంటి ఇబ్బందులను స్వయంగా మహిళలు, రైతులు నిరుద్యోగులు పడుతున్న సమస్యలను తెలుసుకొని టిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కిందని, రేపు రాబోయే కాంగ్రెస్ ప్రభుత్వంలో అణగారిన అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందని రాష్ట్ర ప్రజలకు అభయ హస్తాన్ని ఇస్తూ ముందుకు సాగుతున్న మల్లు భట్టి విక్రమార్క కి ఆళ్లపాడు గ్రామ కాంగ్రెస్ పార్టీ తరఫున శుక్రవారం ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు బుంగ రాములు, బోనకల్ మండల బీసీ సెల్ మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు కందుల పాపారావు, బోనకల్ మండల కాంగ్రెస్ కమిటీ సభ్యుడు పారా వెంకట మోహన్ రావు, ఆళ్ళపాడు గ్రామ శాఖ బీసీ సెల్ అధ్యక్షుడు మరీదు రోశయ్య తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ గెలుపు కోసం కలిసికట్టుగా పనిచేయాలి

### మాజీ మేయర్ బొంతు రామ్మోహన్



మేడిపల్లి, జూన్30 (ప్రజాపాలన ప్రతినిధి):వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ గెలుపు కోసం కలిసికట్టుగా పనిచేయాలని హైదరాబాద్ మాజీ మేయర్ బొంతు రామ్మోహన్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు సూచించారు.రామంతాపూర్ డివిజన్ నెహ్రూనగర్ పూనమ్ భవన్లో శనివారం నాడు మాజీ కార్పొరేటర్ గంధం జోత్స్నా నాగేశ్వరావు అధ్వర్యంలో పార్టీ ముఖ్య నాయకులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా హైదరాబాద్ నగర మాజీ మేయర్ బొంతు రామ్మోహన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు సమస్యలను బొంతు రామ్మోహన్ అడిగి తెలుసుకున్నారు.రాబోయే అసెంబ్లీ ఎన్నికలలో మనం అందరం కలిసి కట్టుగా పార్టీ కోసం పనిచేయాలని కోరారు.డివిజన్లో నెలకొన్న సమస్యలను కాలనీ వాసులతో మాట్లాడి అట్టి సమస్యల పరి ష్కారించే దిశలో వెళ్లాలని బొంతు రామ్మోహన్ సూచించారు. ఈ కార్యక్ర మంలో బీఆర్ఎస్ నాయకులు హనుమంత్ రెడ్డి,మేకల మధుసూదన్ రెడ్డి,పాల్వాయిమధుసూదన్ రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి,నర్సింగ్ రావు,తుట్ నర సింహ, చంబు సాయి,ఆలే రమేష్,ప్రశాంత్,శ్రీకాంత్ గౌడ్, సమీర్ ,మధు ముత్యాల ,జాన్ ,శివ,రాంచంద్ర చారి ,వెంకటేష్ చారి,గోపి చారి ,మల్లేష్ పాల్గొన్నారు.

## విద్యుత్ శాఖ వారి ఆధ్వర్యంలో సబ్సిడీపై ఎల్ఈడి బల్బులు



జూన్ 30 ప్రజాపాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో విద్యుత్ శాఖ వారి ఆధ్వర్యంలో వినియోగదారులకు కేవలం 125 రూపాయలు మాత్రమే ఎల్ఈడి బల్బులు ఏడిఈ ఆఫీస్ నందలి ఈ ఆర్ ఓ కౌంటర్ దగ్గర ప్రభుత్వ సబ్సిడీ పైన ఇచ్చే ఎల్ఈడి బల్బుల డిస్ట్రిబ్యూషన్ కౌంటర్ ను ఏ డిఈ శ్రీమతి ఎం అనురాధ ప్రారంభించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వినియోగదారులు ప్రతి ఒక్కరూ విద్యుత్ శాఖ కార్యాలయం వచ్చి.ఈ కౌంటర్ ఉదయం 9.30 నుండి సాయంత్రం 4.30 వరకు ప్రజలకు అందుబాటులో ఉంటుంది, ఆమె తెలిపారు బల్బులు కావలసిన వారు గత 3 నెలలలో ఏదైనా ఒక కరెంటు బిల్లును చూయించి 12 ఓల్టేజ్ - 4, 7 ఓల్టేజ్-1బల్బులను కేవలం 125/- లకే, మూడు సంవత్సరాల వారంటీతో పొందగలరు60 ఓల్టేజ్100 ఓల్టేజ్ఎర్ర ఐసిఎల్ బల్బులు ఉన్న వారు కౌంటర్ నందు ఇచ్చి ఒక్కోక్క బల్బునకు 10/రిటర్న్ పొందగలరు ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ అధికారులు పాల్గొన్నారు

## జూలై 2 న జరిగే పీపుల్స్ మార్చ్ పాదయాత్ర ముగింపు బహిరంగ జన గర్జన ను జయప్రదం చేయండి

### మండలం యూత్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ

### ముఖ్య అతిథిగా పాల్గొన్న మల్లు సూర్య విక్రమాదిత్య



బోనకల్ జూన్ 29 ప్రజాపాలన ప్రతినిధి:తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ శాసనసభాపక్ష నేత, మధిర శాసనసభ్యులు భట్టి విక్రమార్క చేపట్టిన పీపుల్స్ మార్చ్ పాదయాత్ర ముగింపు సభ జూలై 2 ఆదివారం సాయంత్రం 4 గంటలకు ఖమ్మంలో జరుగు తెలంగాణ జన గర్జన సభను జయప్రదం చేయాలని మండలంలో బొనకల్ క్రాస్ రోడ్ నుండి రావినూతల బొనకల్ సెంటర్, గ్రామాల మీదుగా ముష్టికుంట్ల గ్రామం వరకు యూత్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ బైక్ ర్యాలీకి ముఖ్య అతిథిగా సిఎల్పీ నేత భట్టి విక్రమార్క మల్లు కుమారుడు మల్లు సూర్య విక్రమాదిత్య పాల్గొని కార్యకర్తలను ఉత్సాహపరిచారు.అనంతరం ముష్టికుంట్ల గ్రామంలో జరిగిన సభలో సూర్య విక్రమాదిత్య మాట్లాడుతూ ఆదిలాబాద్ జిల్లా బొథ్ నియోజకవర్గం పిప్పరి గ్రామం నుండి భట్టివిక్రమార్క చేపట్టిన పీపుల్స్ మార్చ్ పాదయాత్ర ప్రజా పోరాటం అని ఎండనకా,వాననక తన ఆరోగ్యం సైతం లెక్కచేయకుండా వడదెబ్బ తగిలిన తన యాత్రను తెలంగాణ ప్రజల కోసం ఆపకుండా ఖమ్మం లో పాదయాత్ర పూర్తి చేసుకుంటున్న సందర్భంగా జరిగే పాదయాత్ర ముగింపు బహిరంగ సభలో రాహుల్ గాంధీ ముఖ్య అతిథిగా పాల్గొంటారు. ఈ కార్యక్రమంలో పొంగులేటి శ్రీనివాసరెడ్డి తదితరులు కాంగ్రెస్ పార్టీలో చేరుతారని తెలిపారు. కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు పైడిపల్లి కిషోర్ కుమార్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గాలి దుర్గారావు, మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కర్నాటి రామకోటేశ్వరావు, డిసిసి కార్యదర్శి బంధం నాగేశ్వరరావు, కో ఆప్షన్ సభ్యులు షేక్ జమాలుద్దీన్, మధిర నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు తూమాటి నవీన్ రెడ్డి,ఉపాధ్యక్షుడు రమేష్, యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు భద్రు నాయక్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు మారపల్లి ప్రేమ్ కుమార్, బిసి సెల్ అధ్యక్షులు కందుల పాపారావు, ఎస్టీ సెల్ అధ్యక్షుడు బానోత్ శ్రీనివాసరావు, ఆయా గ్రామాల అధ్యక్షులు, అనుబంధ సంఘాల అధ్యక్షులు మరియు కార్యకర్తలు అభిమానులు గ్రామస్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## జనగర్జన సభకు భారీగా తరలి రావాలి..

### టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిమానవతారాయ్



తల్లాడ, జూన్ 30 (ప్రజాపాలన న్యూస్):జులై 2న రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి, భట్టి విక్రమార్క ల సమక్షంలో పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరే తెలంగాణ జన గర్జన సభలో ప్రతి ఒక్కళ్ళు పాల్గొని కాంగ్రెస్ సభను, విజయవంతం చేయాలని, విఫలం చేయాలని చూసే బిఆర్ఎస్ పార్టీ నాయకులకు బుద్ధి చెప్పండని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటూరి మానవతరాయ్ పేర్కొన్నారు. శుక్రవారం ఉదయం తల్లాడ మండలం మల్సూర్ తండాలో గడపగడపకు పర్యటించి మహిళల లతో, బొట్టు పెట్టించి మరి మీటింగ్ కి అందరూ రావాలని ఆహ్వానించారు. టిఆర్ఎస్ పార్టీ ఎన్ని కుట్రలు చేసినా పొంగులేటి శీనన్న కాంగ్రెస్ పార్టీలో చేరే తెలంగాణ జన గర్జన సభను ఆపలేరని, అధికార బిఆర్ఎస్ పార్టీ నాయకులకు మానవతారాయ్ సవాల్ విసిరారు. ఈ సందర్భంగా మహిళకు బస్సులో ఉచిత ప్రయాణం 18 సంవత్సరాల పైబడిన చదువుకునే అమ్మాయిలకు ఉచితంగా ఎలక్ట్రికల్ స్కూటీ బహకరిస్తాం ఇళ్ల నిర్మాణానికి 5 లక్షల ఆర్థిక సాయం గ్యాస్ బండ 500 రూపాయలకు ఇస్తాం అనే కాంగ్రెస్ హామీలతో కూడిన డోర్ స్టిక్కర్లు అంటిస్తూ కరపత్రాలు గ్రామస్తులకు పంచారు.ఈ కార్యక్రమంలో ఐ ఎన్ టి యు సి సెంట్రల్ కౌన్సిల్ సెక్రటరీ రావి నాగేశ్వరావు తల్లాడ మండల కాంగ్రెస్ నాయకులు పగడాల లచ్చిరెడ్డి,మల్సూర్ తండా ఉప సర్పంచ్ గుగులోత్ బాలు నాయక్, యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి భానోత్ సైదేశ్వర రావు,యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు హుస్సేన్ నాయక్, వార్డ్ మెంబర్ రెడ్యానాయక్, రమేష్ నాయక్, భూక్య లక్ష్మి, దేశి రెడ్డి సత్యనారాయణ రెడ్డి, ఫజల్ రెహమాన్ బాబా,కంభంపాటి కాంతారావు, దండు యోహాన్,మోరు బోయిన ప్రసాద్ యాదవ్, పసల ఏడుకొండలు ఉమామహేశ్వర చారి పాల్గొన్నారు.

## కలెక్టర్ అయ్యా ..అనాధ పిల్లల హరిగోశను ఆలకించరా..?



ఎర్రుపాలెం జూన్ 30(ప్రజా పాలన ప్రతినిధి): రేపు ఖమ్మంలో జరిగే అనాధ పిల్లల హరిగోశ దీక్షను జయప్రదం చేయాలని %వీ ా ా% సీనియర్ నాయకులు కూరపాటి ప్రభాకర్ పిలుపునిచ్చారు.ఎర్రుపాలెం మండలం కేంద్రంలో గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ,అనాధ పిల్లల అరిగోష దీక్షకు రాజకీయలకు అతీతంగ సంఘీభావం తెలపాలన్నారు.అనాధ పిల్లలకు నియమ నిబంధనలను పెట్టడం ఎంతవరకు సమంజసం అని వారికి కుల ధ్రువీకరణ పత్రాలు, స్మార్ట్ కార్డులు మరియు ప్రభుత్వ రంగాలలో 5% రిజర్వేషన్ కల్పించుటకు కొరకై కలెక్టర్ కార్యాలయం ముట్టడించడం జరుగుతుందని చెప్పారు. ఈ దీక్షకు ముఖ్య అతిథులుగా మాన్యశ్రీ కృష్ణ మాదిగ హాజరవుతున్నారని ప్రజాస్వామిక వాదులు కూడ అనాధ పిల్లల హరిగోశ దీక్షకు సంఘీభావతెలపాలని కోరారు. కార్యక్రమంలో ఎమ్మెస్పీ నాయకులు కూరపాటీ ప్రభాకర్ మాదిగ,మండల కన్వీనర్ మేకల రమేష్ మాదిగ ,ఎమ్మార్పీఎస్ నాయకులు శ్యాం ప్రసాద్ మాదిగ, దుర్గారావు మాదిగ,వెంకట్ , ఇంకా ఎస్సీ, ఎస్టీ, బీసీ ,అగ్రకుల పేద బడుగు, బలహీన వర్గాల ప్రజాస్వామిక వాదులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

## దళితులు ఆర్థిక పురోగతి సాదించినప్పుడే అసమానతలు తొలగిపోతాయి



శంకరపట్నం జూన్ 30 ప్రజాపాలన రిపోర్టర్: శంకరపట్నం మండలం కల్వల గ్రామంలో శుక్రవారం గ్రామ సర్పంచ్ దాసరపు భద్రయ్య అధ్యక్షతన నిర్వహించిన సివిల్ రైట్స్ డే కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శంకరపట్నం వైస్ ఎంపీపీ పులి కోట రమేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంటరానితనం అస్పృశ్యత కుల నిర్మూలన కోసం ప్రభుత్వం ప్రతినెల మండలంలోని ఏదైనా ఒక గ్రామంలో పౌర హక్కుల దినోత్సవం నిర్వహిస్తుందని ఆయన పేర్కొన్నారు. దళితులు ఆర్థికంగా ఎదిగి ఎవరికీ చేయి చాపని స్థితిలో ఉన్నప్పుడు మాత్రమే ఈ యొక్క అసమానతలు తొలగిపోతాయని, ఆర్థికంగా ఎదగాలంటే ముందుగా దళితులందరూ అక్షరాస్యత సాధించాలని, చదువు వల్ల మనిషికి జ్ఞానం, జ్ఞానం వల్ల సమాజంలో ఏదైనా విధంగా ఆర్థిక పురోగతి సాధించే అవకాశం ఉంటుందని అందుకే ప్రతి ఒక్కరూ వారి పిల్లలను కచ్చితంగా చదివించాలని, ఉన్నత చదువులకు ప్రభుత్వం కూడా అన్ని రకాల సదుపాయాలు కల్పిస్తుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ కార్యాలయ అధికారి గిర్ధవార్, ఎంపీఓ శారద, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గరిగే ప్రభాకర్, మండలాధ్యక్షుడు గొట్టే అర్జున్, అంబేద్కర్ వాది ఆరేపల్లి ఓదెలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మధిర ఆర్టీసీ డిపో ముందు పొంగులేటి శీనన్న పానెల్ ధర్నా




మధిర జూన్ 30 ప్రజాపాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో ఆర్టీసీ డిపో ముందు పొంగులేటి శీనన్న ప్యానల్ తరఫునజూలై నెల 2 వ తారీఖున ఖమ్మం లో జరిగే పొంగులేటి శ్రీనన్న జన గర్జన సభ కి గవ్నమెంట్ బస్ లు ఇస్తాను అని దానిని నిరాకరించిన సందర్భంగా మధిర లోని ఆర్టీసీ బస్ డిపో నందు పొంగులేటి శ్రీనన్న పానెల్ తరపున ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పొంగిలేటి శీనన్న మధిర నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ కోట రాంబాబు,వేమిరెడ్డి లక్ష్మారెడ్డి, యన్నం. కోటేశ్వరావు, కటికల సీతారాంరెడ్డి,రాజు,ఉప సర్పంచ్ సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## మధిరలో తెరుచుకోని కార్మికశాఖ కార్యాలయం



మధిర రూరల్ జూన్ 30 ప్రజాపాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో తెరుచుకొని కార్మిక శాఖ కార్యాలయాన్ని బిజెపి పార్టీ ఆధ్వర్యంలోఫోన్ చేసినా స్పందించని అధికారులు... కార్యాలయం ఎదుట రోడ్లపై ప్రజల పడిగాపులు.చర్యలు తీసుకోవాలని బీజేపీ నాయకుల డిమాండ్ చేస్తూలో గత కొంతకాలంగా కార్మికశాఖ కార్యాలయం తెరుచుకోవటంలేదు. కార్మికుల సభ్యత్వ నమోదు కొరకు కార్యాలయానికి వెళితే గేటుకు తాళం దర్శనం ఇస్తుంది.దీంతో లబ్ధిదారులు గేటు బయట రోడ్లపై పడిగాపులు కాస్తున్నారు.ఆఫీస్ సిబ్బంది సక్రమంగా విధులకు సకాలంలో రాకపోవటంతో ప్రభుత్వ రాయితీలు కోల్పోతున్నామని లబ్ధిదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అయితే ఆఫీస్ ఎదురుగా ఇబ్బందులు పడుతున్న లబ్ధిదారులను చూసి బీజేపీ నాయకులు కార్మికశాఖ అధికారులకు ఫోన్ చేసిన స్పందించలేదని తెలిపారు.ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి లబ్ధిదారులకు న్యాయం చేయకపోతే త్వరలో కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహిస్తామని బీజేపీ జిల్లా నాయకులు మర్సకట్ల స్వర్ణాకర్ హెచ్చరించారు.

## బైపాస్ రోడ్డు నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు పాటించిన ఆర్ అండ్ బి అధికారులు: సిపిఎం పార్టీ




మధిర జూన్ 30 ప్రజాపాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలోమధిర బైపాస్ రోడ్డు నందు ఆర్ అండ్ బి అధికారులు కొత్త గా వేసిన తారు రోడ్డులో నాణ్యత ప్రమాణాలను పూర్తిగా పాటించలేదని, రోడ్డుకు ఇరువైపులా మట్టితో ఏర్పాటు చేసిన ఫుడ్ పార్థ రోడ్డు ప్రమాదకరంగా ఉందని, ఫుట్ పాత్ రోడ్డు వెడల్పుని పెంచాలని, తారు రోడ్డును డబల్ రోడ్డులుగా ఏర్పాటు చేయాలని, సిపిఎం పార్టీ డిమాండ్ చేసింది. తారు రోడ్డు నిర్మాణంలో కనీసం రెండు అంగుళాల మందం కూడా తార్ రోడ్డును వేయలేదని దాని వలన ఇప్పటికే రోడ్డు సతికిపోయి, గుంటలు ఏర్పడుతుందన్నారు. తారు రోడ్డుకి ఇరువైపులా పోసిన ఫుట్పాత్ పై మట్టి ఇరువైపులకు జారి రోడ్డు మీద నుండి పక్కకు తప్పించుకోవడానికి వీలుగా లేకపోవడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయన్నారు. ఇప్పటికైనా ఆర్ అండ్ బి అధికారులు స్పందించి తారు రోడ్డు నాణ్యత ప్రమాణాలతో మరియు ఫుట్పాత్ ఇరువైపులా వెడల్పు చేయాలని కోరారు.ఈ రోడ్డున పరిశీలించిన వారిలో సిపిఎం పార్టీ పట్టణ మండల,కార్యదర్శి లు మండవ ఫణీంద్ర కుమారి, మందా సైదులు, సిపిఎం పార్టీ టౌన్ కమిటీ సభ్యులు పడకంటి మురళి, తేలపూలు రాధాకృష్ణ, మండల కమిటీ సభ్యులు మద్దాల ప్రభాకర్, వడ్డాణపు మధు, వాసి రెడ్డి సుందరయ్య, సాంబయ్య, పార్థసారథి తదితరులు పాల్గొన్నారు.

## బాలిక ఉన్నత పాఠశాలలో ఉచిత నోట్ పుస్తకాల పంపిణీ



మధిర జూన్ 30 ప్రజాపాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో శుక్రవారం నాడు జడ్పీహెచ్ఎస్ గర్ల్స్ హై స్కూల్ పాఠశాల మధిర నందు పాఠశాల విద్యార్థులకు ఉచిత నోటు పుస్తకాల పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో పాఠశాల ఎస్ఎంసి చైర్మన్ షేక్ ఫాతిమా పాఠశాల హెచ్ఎం ఎన్ స్వప్న మరియు పాఠశాల బోధన, బోధ నేతర సిబ్బంది పాల్గొన్నారు.

## "బ్రో" టీజర్ కి అదిరిపోయిన రెస్పాన్స్.!




యంగ్ హీరో సాయి ధరమ్ తేజ్ హీరోగా పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ గెస్ట్ రోల్ లో నటించిన లేటెస్ట్ అవైటెడ్ చిత్రమే "బ్రో ది అవతార్". మరి దర్శకుడు సముద్రఖని తెరకెక్కిస్తున్న ఈ చిత్రం అన్ని పనులు కంప్లీట్ చేసుకొని ఈ జూలై రిలీజ్ కి సిద్ధం అవుతుండగా ఇక మేకర్స్ నిన్ననే ఈ సినిమా అవైటెడ్ టీజర్ కట్ ని అయితే రిలీజ్ చేసారు.మరి ఫుల్ ఎనర్జిటిక్ గా ఉన్న పవన్ తో ఈ టీజర్ మరింత పవర్ ఫుల్ గా మారగా సాయి తేజ్ కెరీర్ లో అయితే ఈ చిత్రం మరో హిట్ గా నిలుస్తుంది అనేలా టీజర్ కి క్రేజీ రెస్పాన్స్ వచ్చింది. మరి ఈ చిత్రం టీజర్ అయితే ఇపుడు అదిరే రెస్పాన్స్ తో దూసుకెళ్తుంది. లేటెస్ట్ గా 10 మిలియన్ వ్యూస్ తో కోటి వ్యూస్ ని ఈ టీజర్ క్రాస్ చేసేసింది.దీనితో బ్రో కి మాత్రం రెస్పాన్స్ అదిరిందనే చెప్పాలి. ఇక ఈ చిత్రానికి థమన్ సంగీతం అందిస్తుండగా త్రివిక్రమ్ మాటలు స్క్రీన్ ప్లే ని అందిస్తున్నారు. అలాగే పీపుల్ మీడియా ఫ్యాక్టరీ వారు నిర్మాణం వహించారు.

## దిల్ రాజు పార్టీ.. ఫోకస్ మొత్తం ఆమెపైనే



తెలుగు చిత్ర సీమలో ఇప్పుడు ఉన్న ప్రముఖ నిర్మాతల్లో దిల్ రాజు ఒకరు. నిర్మాతగా ఎన్నో సూపర్ హిట్ చిత్రాలను నిర్మించారు. వ్యక్తిగత జీవితంలోనూ ఎంతో సంతోషంగా ఉన్నారు. అయితే ఈయన కొన్నాళ్ల క్రితమే రెండో పెళ్లి చేసుకున్న విషయం తెలిసిందే. వీరికి గత ఏడాది జూన్ 29న కొడుకు పుట్టాడు. తాజాగా తన కొడుకు మొదటి పుట్టిన రోజు వేడుకను ఘనంగా నిర్వహించారు దిల్ రాజు. ఈ పుట్టినరోజు వేడుకకు టాలీవుడ్ సినీ ప్రముఖులు హాజరయ్యారు.అయితే ఈ హాజరైన సెలబ్రిటీలందరిలో యంగ్ అండ్ టాలెంటెడ్ బ్యూటీ శ్రీలీల స్పెషల్ అట్రాన్ గా నిలిచింది. ఆమె అందానికి నెటిజన్లు ఫిదా అయిపోతున్నారు. చిత్ర పరిశ్రమలో ప్రస్తుతం ఎక్కువగా వినిపిస్తున్న పేరు శ్రీలీల. ఆమె నటించింది తక్కువ సినిమాలేనైనా.. తన నటన అందంతో 100 సినిమాల్లో నటించిన క్రేజ్ను దక్కించుకుంది.ఇప్పుడున్న ఆమెకున్న క్రేజ్ చూసి.. ప్రస్తుతం తెలుగులో ఉన్న స్టార్ హీరోయిన్లు సైడ్ అవ్వాల్సిన పరిస్థితి ఏర్పడింది.. స్టార్ హీరోలు సైతం శ్రీలీలనే తమ సినిమాలో హీరోయిన్ గా ఉండాలని ఆశ పడుతున్నారు. ప్రస్తుతం ఈ అందాల ముద్దుగుమ్మ పవన్ కళ్యాణ్ మహేశ్ బాబు బాలకృష్ణ రామ్ పోతినేని నితిన్ ఇలా వరుస స్టార్ హీరోల సినిమాల్లో నటిస్తూ ఫుల్ బిజీగా గడుపుతోంది.అలాగే ప్రస్తుతం తెలుగు చిత్రసీమలో ఉన్న బెస్ట్ ఫిమేల్ డ్యాన్సర్లలో కూడా శ్రీలీల ఒకరు. రీసెంట్ గా వచ్చిన ధమాకాలో ఆమె మాస్ బీట్ డ్యాన్స్ చూసి ఆడియెన్స్ ఫిదా అయిపోయారు. అలానే ఈ ముద్దుగుమ్మ ఓ పక్క సినిమాలు చేస్తూనే.. మరో పక్క యాడ్స్లో నటిస్తూ బ్రాండ్ అంబాసిడర్ గా మారిపోయింది. సోషల్ మీడియాలోనూ తన గ్లామర్ ఫొటోలను ఎప్పటికప్పుడు తన కొత్త ఫొటోలను షేర్ చేస్తూ అభిమానులతో టచ్ లో ఉంటోంది.అలా తన సొగసైన అందాలతో కుర్రకారును చిత్తు చేస్తోంది. ఈ భామ అందాలకు కుర్రాళ్లంతా ఫిదా అయిపోతన్నారు. తాజాగా నిర్మాత దిల్ రాజు కొడుకు మొదటి పుట్టినరోజు వేడుకలోనూ ఎంతో అందంగా కనిపించింది. మెరూన్ కలర్ ట్రెడిషనల్ డ్రెస్ లో నడుస్తూ కెమెరాకు పోజులిచ్చింది. ఆమె నడక అందం నవ్వుకు కెమెరాలన్నీ ఆమెవైపే చూస్తూ ఉండిపోయాయి.ఆమె ఎటు నడిస్తే అటే తిరిగాయి. వాటికి సంబంధించిన ఫొటలు వీడియోలు నెట్టింట్లో ఫుల్ ట్రెండ్ అయ్యాయి. అవి చూసిన అభిమానులు.. ఏం అందం రా బాబు అస్సలు తగ్గట్లేదుగా రోజురోజుకు పెరిగిపోతోంది అంటూ తెగ లైక్స్ కామెంట్లతో సోషల్ మీడియాను హోరెత్తిస్తున్నారు.

## వరల్డ్ వైడ్ అదిరే ఓపెనింగ్స్ అందుకున్న "స్పై".!




యంగ్ అండ్ టాలెంటెడ్ హీరో నిఖిల్ హీరోగా ఐశ్వర్య మీనన్ హీరోయిన్ గా దర్శకుడు గ్యారీ బి హెచ్ తెరకెక్కించిన లేటెస్ట్ ఇంట్రెస్టింగ్ థ్రిల్లర్ డ్రామా "స్పై". అయితే కాస్త మిక్సిడ్ రెస్పాన్స్ నే అందుకున్న ఈ చిత్రం యూఎస్ లో సాలిడ్ వసూళ్లు రాబడుతుంది. ఇక తెలుగు స్టేట్స్ కూడా మంచి ఆక్యుపెన్సీ ని కనబరిచిన ఈ చిత్రం దీనితో వరల్డ్ వైడ్ గా అయితే సాలిడ్ ఓపెనింగ్స్ ని అందుకుంది.మరి ఈ చిత్రం ప్రపంచ వ్యాప్తంగా మొదటి రోజు 11.7 కోట్ల గ్రాస్ ని అయితే రాబట్టింది. మరి ఇది నిఖిల్ కెరీర్ లోనే అత్యధికం అన్నట్టుగా తెలుస్తుంది. మొత్తానికి అయితే లాస్ట్ మినిట్ లో కూడా నిఖిల్ సాలిడ్ ఓపెనింగ్స్ ని అందుకున్నాడు. ఇక ఈ వారాంతంలో వసూళ్లు వస్తాయో చూడాలి. ఇక ఈ చిత్రానికి విశాల్ చంద్ర శేఖర్ మరియు శ్రీచరణ్ పాకల సంగీతం అందించగా ఈడీ ఎంటర్టైన్మెంట్స్ వారు నిర్మాణం వహించారు.

## ఈ హీరోను చూస్తే ముచ్చటేస్తుంది

తమిళ యంగ్ హీరో శివ కార్తికేయన్ గురించి ప్రత్యేకంగా పరిచయం అక్కర్లేదు. బుల్లి తెర నుండి తమిళ సినీ పరిశ్రమలో అడుగు పెట్టిన శివ కార్తికేయన్ పలు తెలుగు లో కూడా పలు సినిమాలతో అలరించాడు. ఆయన నటించిన సినిమాలు కొన్ని డబ్బింగ్ అవ్వగా కొన్ని డైరెక్ట్ తెలుగు సినిమాల్లో కూడా నటించాడు.ముఖ్యంగా జాతిరత్నాలు దర్శకుడు అనుదీప్ దర్శకత్వంలో ప్రిన్స్ సినిమా చేయడం ద్వారా తెలుగు ప్రేక్షకులకు మరింత చేరువ అయ్యాడు. హీరోగా శివ కార్తికేయన్ కు ఆ సినిమా నిరాశ పరిచింది. అయినా కూడా ముందు ముందు ఆయన తెలుగు సినిమాలు చేయాలని అభిమానులు కోరుకుంటున్నారు.శివ కార్తికేయన్ గురించి తెలిసిన వారు.. ఆయన అభిమానులకు ఆయన జంతు ప్రేమికుడు అనే విషయం తెల్సిందే. ఇప్పటికే సింహం మరియు ఏనుగును దత్తత తీసుకున్న శివ కార్తికేయన్ ఈసారి మరో సింహాన్ని దత్తత తీసుకుని వార్తల్లో నిలిచాడు. ఈసారి శివ కార్తికేయన్ షేరు అనే సింహాన్ని దత్తత తీసుకున్నాడట.తమిళ సినీ వర్గాల నుండి అందుతున్న సమాచారం ప్రకారం షేరు అనే ఆ సింహం యొక్క పూర్తి బాధ్యత ఆరు నెలల పాటు శివ కార్తికేయన్ చూసుకుంటాడు. సెలబ్రెటీలతో పాటు సామాన్యులు కూడా కొందరు ఇలా జంతువులను కొన్ని నెలలు లేదా కొన్ని సంవత్సరాలకు దత్తత తీసుకోవడం వండలూరులోని అరిగ్నార్ అన్నా జూలాజికల్ పార్క్ లో కనిపించే దృశ్యమే.శివ కార్తికేయన్ దత్తత తీసుకున్న షేరు వయసు మూడు సంవత్సరాలు. అతడు ప్రతి రోజు ఆ సింహం కు సంబంధించిన ఆహార సంబంధిత అవసరాలు మరియు మెడికల్ సంబంధిత అవసరాలకు డబ్బు ఖర్చు చేస్తూ ఉంటాడు. మొత్తానికి శివ కార్తికేయన్ మంచి మనసు




చాటుకోవడంతో చాలా మంది ఈ హీరోను చూస్తే ముచ్చటేస్తుంది అంటూ కామెంట్స్ చేస్తున్నారు.ఎంత డబ్బు ఉన్నా కూడా కొందరు చిన్న మనసు అవ్వడం వల్ల జంతువులను పట్టించుకునేందుకు ఆసక్తి చూపించరు. కానీ శి కార్తికేయన్ మాత్రం రెగ్యులర్ గా తన యొక్క మంచితనం మరియు దాతృత్వం ను చాటుకుంటూనే ఉంటాడు.

## ఆ పది సినిమాల్లో రుద్రంగి ఒకటవుతుంది..!




జగపతి బాబు లీడ్ రోల్ లో మమతా మోహన్ దాస్ విమల రామన్ నటించిన సినిమా రుద్రంగి. అజయ్ సామ్రాట్ డైరెక్ట్ చేసిన ఈ సినిమా జూలై 7న రిలీజ్ అవుతుండగా సినిమాకు సంబంధించిన ప్రీ రిలీజ్ ఈవెంట్ గురువారం సాయంత్రం జరిగింది. ఈ వేడుకకు ముఖ్య అతిథిగా నందమూరి బాలకృష్ణ వచ్చారు. ఈ ఈవెంట్ లో జగపతి బాబు సినిమాపై తనకున్న కాన్ఫిడెన్స్ ని ప్రేక్షకులతో పంచుకున్నారు. దర్శకుడు అజయ్ ఈ కథ తనకు చెప్పినప్పుడు కథ బాగున్నా తాను చేయనని చెప్పానని అన్నారు.నిర్మాత రసమయి బాలకిషన్ మొండిగా ఈ సినిమా చేయాల్సిందే అని అన్నారు. అందుకే ఈ సినిమా చేశాను. సినిమా అనుకున్న బడ్జెట్ కన్నా ఎక్కువే అయ్యింది అయినా కూడా ఎక్కడ కాంప్రమైజ్ కాకుండా సినిమా చేశారు.లెజెండ్ తర్వాత తాను చాలా సినిమాలు చేయగా వాటిలో చెప్పుకోడానికి పది సినిమాలు కూడా లేవు. రుద్రంగి ఆ పది లో ఒకటవుతుందని అన్నారు జగపతి బాబు. తనకు ఈ అవకాశాన్ని ఇచ్చిన దర్శక నిర్మాతలకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ సినిమా కోసం పనిచేసిన ప్రతి ఒక్కరు చాలా బాగా కష్టపడ్డారు. ఈ సినిమాతో వారందరికీ మంచి గుర్తింపు రావాలని అన్నారు. ఈ సినిమా దర్శకుడు అజయ్ కూడా ఈ సినిమా స్ఫూర్తితో మరో 100 సినిమాలు సృష్టించాలని అన్నారు. తన లాంటి ఒక కళాకారుడు ఒక సినిమా తీస్తే దాన్ని ఆశీవర్దించడం కోసం బాలకృష్ణ లాంటి స్టార్ హీరో రావడం కలలా ఉందని నిర్మాత రసమయి బాలకిషన్ అన్నారు.భవిష్యత్ తరాలకు తెలంగాణా పోరాట స్ఫూర్తిని తెలియచేయలానే సంకల్పంతో ఈ సినిమా చేశామని అన్నారు. పదేళ్ల కల ఇది.. జగపతి బాబు లేకపోతే ఈ సినిమా లేదు. ఆయనే ఈ సినిమాకు అన్నీ.. భీమ్ రావ్ దేశ్ముఖ్ పాత్రలో ఆయన అద్భుతంగా చేశారని రసమయి బాలకిషన్ అన్నారు. రుద్రంగి సినిమా తెలంగాణా బ్యాక్ డ్రాప్ కథతో వస్తున్న సినిమా.సినిమాలో మమతా మోహన్ దాస్ విమలా రామన్ లకు పవర్ ఫుల్ రోల్స్ పడినట్టు తెలుస్తుంది. ట్రైలర్ ఆసక్తికరంగా ఉండగా సినిమా ఆశించిన స్థాయిలో ఉంటుందా లేదా అన్నది జూలై 7న తెలుస్తుంది. చిత్ర యూనిట్ మాత్రం ఈ సినిమాపై చాలా నమ్మకంగా ఉన్నారు.

## "ఆదిపురుష్" ఓటిటి రిలీజ్ అప్పుడే?




ప్రభాస్ మరియు కృతి సనన్ ప్రధాన పాత్రల్లో నటించిన తాజా పాన్ ఇండియన్ చిత్రం ఆదిపురుష్. ఓం రౌత్ దర్శకత్వం వహించిన ఈ చిత్రం ఇటీవల థియేటర్లలో విడుదలైంది, అయితే మెజారిటీ ప్రేక్షకుల అంచనాలను అందుకోవడంలో విఫలమైంది ఈ సినిమా. వాస్తవానికి ఆగస్ట్లో ఈ సినిమా ఓటిటి రిలీజ్ కానున్నట్లు తెలిసిందే. కాకపోతే అనుకున్న టైమ్ కంటే ముందుగా రిలీజ్ చేయాలని ఆదిపురుష్ మేకర్స్ నిర్ణయించుకున్నారని సోషల్ మీడియాలో ఒక పుకారు వ్యాపిస్తోంది.అయితే, ఆ పుకార్లు అవాస్తవం అని తెలుస్తోంది. డిజిటల్ డెబ్యూ ప్లాన్‌లో ఎటువంటి మార్పు లేదని తెలుస్తోంది. టి-సిరీస్ మరియు రెట్రోఫిల్స్ బ్యానర్‌లపై నిర్మించిన ఈ బిగ్గీలో సైఫ్ అలీ ఖాన్, దేవదత్తా నాగే, సన్నీ సింగ్ మరియు ఇతరులు ముఖ్యమైన పాత్రల్లో కనిపించారు.


దేశంలో ఏ సంస్థ కూడా ఇవ్వని అవకాశం మీ కోసం

SNEHA MACS Ltd.
Ph : 040-23233989
"THE SNEHA MUTUALLY AIDED CO-OPERATIVE THRIFT AND CREDIT SOCIETY LIMITED."
Regd. No. TS/DCO/HYD/MACS/2017/314Dt 30th May 2017

SNEHA GROUP OF ORGANISATIONS
SNEHA CLUB 20 YEARS CELEBRATIONS

స్నేహ పెన్షన్ స్కీమ్ లో
చేరండి ఈ సువర్ణావకాశాన్ని సద్వినియోగం చేసుకోండి

01 జనవరి 2021 నుండి
7 సం॥ల పాటు డిపాజిట్ చేసిన వారికి
డబుల్ ఎమౌంట్ ఇవ్వబడును.

సంవత్సరానికి 11% వడ్డీ ఇవ్వబడును
మీ డిపాజిట్ పై లభించే వడ్డీ

| | |
|---|---|
| రూ. 1,00,000/- | రూ. 11,000/- |
| రూ. 5,00,000/- | రూ. 55,000/- |
| రూ. 10,00,000/- | రూ. 1,10,000/- |

*షరతులు వర్తిస్తాయి

మీ మనవళ్ళకు మరియు మనవరాళ్ళకు
చదువుకు, పెళ్ళి కోసం కానుకగా
మీ డిపాజిట్ 7 సం॥కే రెట్టింపు (Double)

డాక్టర్ కె. శివ భాగ్యారావు IRS, VRS
ఛైర్మన్

ఎస్. రామకృష్ణ
మాక్స్ ప్రెసిడెంట్
9133312134

రండీ...! త్వర పడండీ...!


Printed, Published & Owned by : Sajja Dhananjaya Sarath, Printed at : Apsara Printing Works, 3-2-814, Near Manjeera Lodge, Chappal Bazar, Hyderabad - 27, Published at : 6-2-29/3/13, 3rd Floor (Part 'A'), Doulat Plaza, Lakdikapul, Khairatabad Main Road, Hyderabad - 4. Editor : Sajja Dhananjaya Sarath, RNI: TELTEL / 2017 / 73383, email:editor.prajapalana@gmail.com,prajapalana2017@gmail.com Phone:040-23233989